



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 1 సంచిక : 153 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కావలి, నెల్లూరుజిల్లా మంగళవారం 14 ఏప్రిల్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 153 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAVALI, NELLORE DIST, TUE 14 APRIL 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : ,SPSR Nellore, Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa, Hyderabad, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur


# ప్రభుత్వ పనితీరు ప్రజలకు క్షేత్రస్థాయిలో కనిపించాలి

## అధికారులకు చంద్రబాబు కీలక ఆదేశాలు

- పాఠశాలలు తెరిచే నాటికి సంక్షేమ హాస్టళ్లు పూర్తి వసతులతో సిద్ధం కావాలని సీఎం ఆదేశం
- పేదలు సంతృప్తిగా భోజనం చేసేలా అన్న క్యాంటీన్ల నిర్వహణ ఉండాలని స్పష్టీకరణ
- మహిళల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత, నేరగాళ్లలో భయం పుట్టించాలని సూచన
- ఏజెన్సీ ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా వైద్య సేవలు అందించేందుకు పైలట్ ప్రాజెక్టులు
- పట్టణ ప్రాంతాల్లోనూ జలధార కార్యక్రమం చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం



**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్రంలో పరిపాలనను గాడిలో పెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కసరత్తు ముమ్మరం చేశారు. సోమవారం సచివాలయం లోని ఆర్టీజీఎస్ (రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ) కేంద్రం నుంచి వివిధ ప్రభుత్వ శాఖల పనితీరుపై క్షేత్రస్థాయి అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. సంక్షేమ హాస్టళ్ల నిర్వహణ, పట్టణాల్లో మౌలిక వసతులు, మహిళల భద్రత, అన్న క్యాంటీన్ల నిర్వహణతో పాటు పలు కీలక అంశాలపై అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ పనితీరు ప్రజలకు క్షేత్రస్థాయిలో కనిపించాలని, ఫిర్యాదులకు ఆస్కారం లేని పాలన అందించాలని ఆయన స్పష్టం చేశారు.

**పాఠశాలలు తెరిచేనాటికి హాస్టళ్లు సిద్ధం**

జూన్ నెలలో పాఠశాలలు పునఃప్రారంభమయ్యే నాటికి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు పూర్తిస్థాయి వసతులతో సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. హాస్టళ్లలో టాయిలెట్లు, ఆర్వో ప్లాంట్లు వంటి మౌలిక

మిగతా 2లో



## హైదరాబాద్ నగరంలో రికార్డు స్థాయికి విద్యుత్ వినియోగం

- 2026-27 ఆర్థిక సంవత్సరంలో అత్యధిక విద్యుత్ వినియోగం నమోదు
- సాయంత్రం 4,381 మెగావాట్ల విద్యుత్ వినియోగం నమోదు
- గ్రేటర్ చరిత్రలో 2026 మార్చి 3న 4,421 మెగావాట్ల విద్యుత్ వినియోగం

పెన్ పవర్ డెస్క్:హైదరాబాద్ నగరంలో విద్యుత్ వినియోగం ఏప్రిల్ 13న రికార్డు స్థాయికి చేరుకుంది. 2026-27 ఆర్థిక సంవత్సరంలో జీహెచ్ఎంసీ

మిగతా 2లో



## హర్మూజ్ గుండా వెళ్లే భారత నౌకలకు టోల్ ఫీజు లేదు

- ఇరాన్, భారత్ మధ్య మంచి సంబంధాలు ఉన్నాయన్న మహమ్మద్ ఫతాలీ
- తమ డిమాండ్లకు అమెరికా అంగీకరిస్తేనే చర్చలు అన్న ఫతాలీ
- ఇరాన్ సామర్థ్యం గురించి అమెరికాకు తెలుసని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:హర్మూజ్ జలసంధి గుండా వెళుతున్న భారతీయ చమురు ట్యాంకర్ల నుంచి తాము ఎలాంటి టోల్ ఫీజును వసూలు చేయడం లేదని ఇరాన్ స్పష్టం చేసింది. ఈ మేరకు ఇరాన్ రాయబారి

మిగతా 2లో



## ఈ నెల 15న ధరణికోటలో అన్న క్యాంటీన్ ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు

- ఈ నెల 15న ధరణికోటలో అన్న క్యాంటీన్ ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- కొత్తగా 62 గ్రామీణ అన్న క్యాంటీన్లు అందుబాటులోకి
- రాష్ట్రవ్యాప్తంగా 269కి పెరగనున్న క్యాంటీన్ల సంఖ్య
- ప్రస్తుతం 207 క్యాంటీన్ల ద్వారా 2.10 లక్షల మందికి భోజనం
- పేదలందరికీ ఆహార భద్రత కల్పించడమే లక్ష్యం

పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్ల పథకాన్ని ప్రభుత్వం వేగవంతం చేసింది. ఇందులో భాగంగా గుంటూరు జిల్లా ధరణికోటలో ఏర్పాటు చేసిన నూతన అన్న క్యాంటీన్‌ను ఈ నెల 15వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ప్రారంభించనున్నారు. పేదలు, కార్మికులు, విద్యార్థులకు తక్కువ ధరకే నాణ్యమైన భోజనం అందించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం. 'అందరికీ ఆహార భద్రత' అనే నినాదంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తోంది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 207 అన్న క్యాంటీన్ల ద్వారా రోజూ 2.10 లక్షల మందికి

మిగతా 2లో

## ఈ రోజు శ్రీకాకుళం జిల్లాకు ఒక చారిత్రాత్మకమైన రోజు

- శ్రీకాకుళం-తిరుపతి మధ్య తొలి రెగ్యులర్ రైలు సేవలు ప్రారంభం
- నెరవేరిన సిక్కోలు ప్రజల 75 ఏళ్ల చిరకాల స్వప్నం
- అరసవల్లిని తిరుమల పుణ్యక్షేత్రంతో అనుసంధానించనున్న హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్
- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు చేతుల మీదుగా రైలుకు పచ్చజెండా
- డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి అని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:శ్రీకాకుళం జిల్లా ప్రజల 75 ఏళ్ల చిరకాల స్వప్నం నెరవేరింది. జిల్లా చరిత్రలో తొలిసారిగా తిరుపతికి నేరుగా వెళ్లే రెగ్యులర్ రైలు సేవలు సోమవారం ప్రారంభమయ్యాయి. శ్రీకాకుళం రోడ్ – తిరుపతి

మిగతా 2లో

## వివేకా హత్య కేసులో సునీత పిటిషన్

### కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐకి హైకోర్టు ఆదేశం

- వివేకా హత్య కేసుపై తెలంగాణ హైకోర్టులో విచారణ
- మరింత దర్యాప్తు కోరుతూ సునీతా రెడ్డి పిటిషన్
- కౌంటర్ దాఖలుకు రెండు వారాల సమయం కోరిన సీబీఐ
- ఈ నెల 27లోపు కౌంటర్ వేయాలని సీబీఐకి కోర్టు ఆదేశం



పెన్ పవర్ డెస్క్:మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో తదుపరి దర్యాప్తునకు ఆదేశించాలని కోరుతూ ఆయన కుమార్తె డాక్టర్ సునీతా రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు సోమవారం నాడు విచారణ చేపట్టింది. ఈ పిటిషన్‌పై స్పందించేందుకు రెండు వారాల సమయం కావాలని సీబీఐ కోరగా,

మిగతా 2లో

## మంగ్లీ వర్సెస్ అడ్వకేట్ సుబ్బారావు పంజాగుట్ట పోలీసుల కీలక వివరణ

- ఫైనాన్స్ స్కామ్ కు సంబంధించి తమకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదన్న సీఐ
- అడ్వకేట్ సుబ్బారావు మద్యం సేవించి వచ్చారని వెల్లడి
- టెస్ట్ చేస్తున్న సమయంలో హంగామా సృష్టించారన్న సీఐ

పెన్ పవర్ డెస్క్:సింగర్ మంగ్లీ, అడ్వకేట్ సుబ్బారావు మధ్య కొనసాగుతున్న వివాదం పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో ఉత్కంఠకు దారితీస్తోంది. ఈ కేసులో వస్తున్న వివిధ రకాల ఆరోపణలపై పంజాగుట్ట సీఐ రామకృష్ణ

మిగతా 2లో





## చంద్రబాబు అవినీతి దాహం వల్ల రాష్ట్రానికి అమరావతి మోయలేని భారంగా మారింది

- రాష్ట్రం దివాలా తీసేలా రాజధానిని నిర్మిస్తున్నారని పేర్ని నాని విమర్శ
- మావిగన్ తో తక్కువ ఖర్చుతో రాజధానిని నిర్మించుకోవచ్చని వ్యాఖ్య
- చంద్రబాబుకు విశ్వసనీయత లేదని ఎన్టీఆర్ అన్నారన్న పేర్ని నాని

పెన్ పవర్ డెస్క్:ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవహరిస్తున్న తీరు, ఆయనకున్న అవినీతి దాహం వల్ల రా ష్ట్రానికి అమరావతి ఒక మోయలేని భారంగా

మిగతా 2లో

# ఇటువైపు వస్తే నాశనమే

- దిగ్బంధనం షురూ.. ఇరాన్‌కు ట్రంప్ మరో వార్నింగ్
- ఇరాన్ ఓడరేవుల వద్ద నౌకలను అడ్డుకుంటున్న అమెరికా... సమీపానికి వస్తే ఇరాన్ నౌకలను పేల్చేస్తామన్న ట్రంప్
- ఇరాన్ నౌకలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర హెచ్చరికలు
- ఇరాన్ ఓడరేవులపై అమెరికా నావికా దళం దిగ్బంధం ప్రారంభం
- సమీపానికి వస్తే నౌకలను ధ్వంసం చేస్తామన్న ట్రంప్
- అంతర్జాతీయ జలాల్లో నౌకల కదలికలపై ఆంక్షలు విధించడం చట్టవిరుద్ధమన్న ఇరాన్

పెన్ పవర్ డెస్క్:పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరోసారి తారస్థాయికి చేరాయి. ఇరాన్‌పై అమెరికా నావికా దళం పూర్తిస్థాయి దిగ్బంధాన్ని ప్రారంభించడంతో గల్ఫ్ ప్రాంతంలో యుద్ధ వాతావరణం నెలకొంది. అమెరికా నేవీ మరిన్ని బలగాలను రంగంలోకి దించింది. ఇరాన్ ఓడరేవుల వద్ద వచ్చిపోయే నౌకలను అడ్డుకుంటోంది. తమ దిగ్బంధం సమీపంలోకి

మిగతా 2లో



# ఇక సెలవు.. ముగిసిన ఆశా భోస్లే అంత్యక్రియలు

**పెన్ పవర్ డెస్క్:** భారత సంగీత శిఖరం, లెజెండరీ సింగర్ ఆశా భోస్లే అంత్యక్రియలు ముగిశాయి. సోమవారం (ఏప్రిల్ 13) సాయంత్రం ముంబైలోని శివాజీ పార్క్ శ్మశానవాటికలో ప్రభుత్వ లాంఛనాలతో ఆమెకు కన్నీటి వీడ్కోలు పలికారు. కుమారుడు ఆనంద్ భోస్లే తల్లి చితికి నిప్పంటించారు. మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్, ఆమిర్ ఖాన్ , విక్కీ కౌశల్, అనూప్ జలోటా, షాన్, వివేక్ ఒబెరాయ్ తదితర బాలీవుడ్, క్రీడా ప్రముఖులు,

మిగతా 2లో



## ఓట్ల తొలగింపుతో ఎన్నికలు ప్రభావమైతే తప్ప ఎన్నికను రద్దు చేయలేం

- న్యాయపరమైన జోక్యం అనేది ఎన్నికలను ప్రోత్సహించేలా ఉండాలన్న సుప్రీంకోర్టు
- ఓటరు జాబితాలో కొనసాగే హక్కు ఓటరుకు ఉంటుందన్న సుప్రీంకోర్టు
- 'సర్' ప్రక్రియకు సంబంధించిన పిటిషన్లు ట్రైబ్యునళ్ల ముందు విచారణకు ఉన్నట్లు వెల్లడి

మిగతా 2లో



## ఎడిటర్ వ్యూ

# 'డెకాయిట్' సామాజిక ప్రేమకథ..!

తెలుగు తెరపై అడివి శేష్ కథ ఎంచుకున్నారంటే అందులో ఏదో ఒక మ్యాజిక్ ఉంటుందని, ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్లకు ఆయన కేరాఫ్ అడ్రస్ అని సగటు ప్రేక్షకుడు ఆశిస్తాడు.. కానీ, 'డెకాయిట్ ఒక ప్రేమకథ' ఆ అంచనాలను దాటి, మన సామాజిక స్పృహను తట్టి లేపే ఒక సరికొత్త ప్రయోగం. షానీల్ డియో దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం కేవలం ఒక ప్రేమకథా లేక వ్యవస్థపై సంధించిన అస్త్రమా? అనే కుతూహలం సినిమా ఆరంభం నుండే మొదలవుతుంది. సాధారణంగా శేష్ సినిమాల్లో కనిపించే వేగం కంటే, ఇందులో కనిపించే భావోద్వేగాల బరువు ప్రేక్షకుడిని మరింత లోతుగా కథలో లీనం చేస్తుంది. హరిదాస్, సరస్వతిల ప్రేమ ఒక స్వచ్ఛమైన కావ్యంలా అనిపిస్తుంది. కానీ, ఈ ప్రేమకథ వెనుక దాగి ఉన్న చీకటి కోణాలేమిటి? ఒక యువకుడిని సమాజం ఎందుకు వెలివేసింది? కేవలం కులం ప్రాతిపదికన ఒక నిష్కల్మషమైన ప్రేమికుడు 'డెకాయిట్'గా మారాల్సి రావడం వెనుక ఉన్న అసలు కారణం ఏమిటి? ఈ ప్రశ్నలే ప్రేక్షకుడిని సీటు అంచున కూర్చోబెడతాయి.. హరిని హత్య కేసులో ఇరికించినప్పుడు వ్యవస్థ చూపిన క్రూరత్వం, చట్టం చేతుల్లో చిక్కిన ఒక సామాన్యుడి ఆర్తనాదంలా మన గుండెను తాకుతుంది.

కులం అనే అడ్డుగోడ మనుషుల మధ్య దూరాన్ని పెంచడమే కాదు, ప్రాణాలను ఎలా బలి తీసుకుంటుందో ఈ చిత్రం కళ్లకు కడుతుంది. అడివి శేష్ తన గంభీరమైన నటనతో హరి పాత్రలోని వేదనను అద్భుతంగా పండించారు. ఆయన మునుపటి పాత్రల కంటే ఇందులో ఒక రకమైన పరిణతి, నిశ్శబ్దంతో కూడిన ఆవేశం కనిపిస్తుంది. 'ప్రపంచం పెద్ద జాతి ప్రజలదే' అనే డైలాగ్ విన్నప్పుడు, మన చుట్టూ ఉన్న వ్యవస్థలోని వివక్షను ప్రశ్నించుకోకుండా ఉండలేం. అధికారం, అణచివేత మధ్య నలిగిపోయే సామాన్యుడి ఆవేదన వెనుక ఉన్న రాజకీయం ఏమిటో అర్థం చేసుకోవాలంటే సినిమాలోని ప్రతి సన్ని వేశాన్ని నిశితంగా గమనించాల్సిందే. దర్శకుడు కుల వివక్షను కేవలం ఒక పాయింట్‌లా కాకుండా, కథలో అంతర్భాగంగా చూపిస్తూనే అది ఒక మనిషి వ్యక్తిత్వాన్ని ఎలా మార్చేస్తుందో అద్భుతంగా ఆవిష్కరించారు.

సినిమా ద్వితీయార్థం మరో మలుపు తిరుగుతుంది. కోవిడ్ కాలంలోని చీకటి రోజులను గుర్తుచేస్తూ, వైద్య రంగంలోని మాఫియాను ఎండగట్టిన తీరు విస్తుపోయేలా చేస్తుంది. ఆసుపత్రిలో జరిగే అవయవ విక్రయాలు, మృత దేహాల అక్రమ రవాణా వెనుక ఉన్న అసలు సూత్రధారి ఎవరు? ప్రజలు ప్రాణ భయంతో వణికిపోతున్న వేళ, శవాల మీద పైసలు ఏరుకునే నీచమైన వ్యవస్థను హరి ఎలా ఎదురించాడనేది వెండితెరపై ఒక హై-వోల్టేజ్ డ్రామాగా మలిచారు.. తన భర్త ప్రాణాలు కాపాడుకోవడానికి సరస్వతి పడే తపన, ఆమెను హరి వైపు ఎలా నడిపించింది నైతికత, అవసరాల మధ్య సాగే ఈ పోరాటంలో మృణాల్ నటన హైలైట్. ఆమె పాత్రలోని సంఘర్షణ, ఆమె భావాలు ప్రేక్షకుడిని ఆ పాత్రతో పాటు ప్రయాణించేలా చేస్తాయి. సాంకేతికంగా ఈ సినిమా ఒక అద్భుతం. షానీల్ డియో విజన్ ప్రతి ఫ్రేమ్‌లోనూ స్పష్టంగా కనిపిస్తుంది. ఫ్లాష్ బ్యాక్‌లోని రంగుల ప్రపంచానికి, వర్తమానంలోని గ్రే-స్కేల్ నిశ్శబ్దానికి మధ్య ఉన్న వ్యత్యాసం కాలం మిగిల్చిన గాయాలను గుర్తుచేస్తుంది. భీమ్స్ సిసిరోలియో సంగీతం, జ్ఞాని నేపథ్య సంగీతం సన్నివేశాల్లోని ఉత్కంఠను పతాక స్థాయికి తీసుకెళ్లాయి.. ముఖ్యంగా యాక్షన్ సన్నివేశాల్లోని సౌండ్ డిజైన్ సరికొత్త అనుభూతినిస్తుంది. ధనుష్ భాస్కర్ విజువల్స్ కొత్తగా ఆవిష్కరించాయి. అబ్బూరి రవి రాసిన సూటిగా, సుత్తి లేకుండా ఉండే మాటలు ఆలోచింప జేస్తాయి. ప్రతి సంభాషణ ఒక సందేశంలా కాకుండా, పాత్రల అంతర్గత మథనంగా వినిపిస్తుంది. క్లైమాక్స్‌లో అనురాగ్ కశ్యప్ ఇచ్చే వివరణ ఈ కథలోని చిక్కుముడులను ఎలా విప్పుతుంది? న్యాయం అందని చోట ప్రతీకారం పుట్టడం సహజమేనా? చట్టం దృష్టిలో హరి చేసిన నేరాలు, మానవత్వపు కోణంలో సబబేనా? అనే ప్రశ్నలకు సమాధానం వెతకాలంటే ఈ సినిమా చూడాల్సిందే.. ప్రతీకారం కంటే మన్నింపు గొప్పదని చెబుతూనే, చివరికి ప్రేమ ఎలా గెలిచింది అనేది మనసును హత్తుకునేలా చిత్రీకరించారు. విచారణ సన్నివేశం కేవలం ఒక క్రైమ్ కేసు ముగింపు కాదు, అది ఒక మనిషి జీవితానికి దక్కిన విముక్తి. మన చుట్టూ ఉన్న అసమానతలపై నిలదీసే ఒక ప్రశ్న. అడివి శేష్, మృణాల్‌ల అద్భుత కెమిస్ట్రీ, దర్శకుడి సాహసోపేతమైన కథనం కలిసి ఈ చిత్రాన్ని ఒక మైలురాయిగా నిలబెట్టాయి. ఆసక్తికరమైన మలుపులు, మనసును కదిలించే భావోద్వేగాలతో సాగే ఈ సినిమా, ప్రేక్షకుల మెదళ్లలో ఎన్నో ఆలోచనలను రేకెత్తిస్తుంది.

# హర్మ్యూజ్ గుండా వెళ్లే భారత నౌకలకు టోల్ ఫీజు లేదు

- మొదటి పేజి తరువాయి

మహమ్మద్ ఫతాలీ న్యూఢిల్లీలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఇరాన్, భారత్ మధ్య మంచి సంబంధాలు ఉన్నాయని అన్నారు. ప్రస్తుత క్లిష్ట సమయంలోనూ సానుకూల సంబంధాలు కొనసాగుతున్నట్లు తెలిపారు. భారత్‌తో ఉన్న మైత్రి కారణంగా రవాణా ఉచితంగా సాగుతోందని అన్నారు.అమెరికాతో చర్చలు పునఃప్రారంభించడానికి తాము సిద్ధంగా ఉన్నామని, కానీ తమ డిమాండ్లకు అనుకూలంగా స్పందించాలని స్పష్టం చేశారు. మా షరతులను అమెరికా అంగీకరిస్తే, మరో విడత చర్చలు సాధ్యమవుతాయని అన్నారు. ఇటీవల తాత్కాలిక యుద్ధ విరమణ అనంతరం చర్చల సందర్భంగా అమెరికా అంగీకార యోగ్యం కాని డిమాండ్లు తమ ముందు ఉంచిందని పేర్కొన్నారు. అందుకే చర్చల్లో ప్రతిష్ఠంభన ఏర్పడిందని అన్నారు. ఇరాన్ ఓడరేవులను దిగ్బంధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన హెచ్చరికలపై మహమ్మద్ ఫతాలీ స్పందిస్తూ, ఇరాన్ సామర్థ్యం గురించి వాషింగ్టన్‌కు తెలుసని అన్నారు. పశ్చిమాసియాలో ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్తతల సమయంలో, భారత్, ఇరాన్ ద్వైపాక్షిక సంబంధాల ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు.

# ప్రభుత్వ పనితీరు ప్రజలకు క్షేత్రస్థాయిలో కనిపించాలి

- మొదటి పేజి తరువాయి

సదుపాయాలు కచ్చితంగా పనిచేయాలని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదని స్పష్టం చేశారు.

"హాస్టళ్ల వసతుల మెరుగుదలకు 'సాస్కీ' నిధులు కేటాయించాం. నిధులు ఇచ్చినా పనులు జరగకపోతే అది అధికారుల వైఫల్యమే అవుతుంది. వసతులు కల్పించడంతో పాటు, వాటి నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి. ఆహారం, నీటి సరఫరా, పారిశుద్ధ్యం విషయంలో ఏమాత్రం తేడా రాకూడదు," అని ఆయన హెచ్చరించారు. ఉన్నతాధికారులు తరచూ హాస్టళ్లను తనిఖీ చేయాలని సూచించారు.

**పట్టణాల్లో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి**

నగరాలు, పట్టణాల్లో తాగునీరు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాల విషయంలో ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకూడదని సీఎం స్పష్టం చేశారు. ముఖ్యంగా వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలన్నారు. పైప్‌లైన్లలోకి డ్రైనేజీ నీరు కలవకుండా జాగ్రత్తలు తీసుకుంటూ, తరచూ నీటి నమూనాలను పరీక్షించాలని ఆదేశించారు.

వీధి దీపాలు నిరంతరం వెలగాలని, చెత్త సేకరణ ఎక్కడా ఆగకూడదని చెప్పారు. ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించి, పరిష్కరించే వ్యవస్థను పటిష్టం చేయాలని సూచించారు. "పని పూర్తయ్యాక స్థానికుల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకోండి. ప్రభుత్వం వెంటనే స్పందించిందనే భావన ప్రజల్లో కలగాలి. పారిశుద్ధ్య నిర్వహణలో తాడిపత్రి ఆదర్శంగా నిలుస్తోంది. స్థానిక నేతలు చొరవ తీసుకుంటే మంచి ఫలితాలు వస్తాయి" అని చంద్రబాబు అన్నారు.

**మహిళల భద్రతే ప్రథమ ప్రాధాన్యత**

మహిళలు, చిన్నారుల భద్రతకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. "మహిళల జోలికి రావాలన్నా, అఘాయిత్యం చేయాలనే ఆలోచన రావాలన్నా నేరస్థులు వణికిపోవాలి. తప్పు చేసిన వారిని అరెస్టు చేయడమే కాదు, వారికి కఠిన శిక్షలు పడేలా చూడాలి. మహిళల్లో భయాన్ని పోగొట్టి, తప్పు చేసేవారిలో భయాన్ని పెంచాలి" అని ఆయన అన్నారు.

గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపాలని, గత ప్రభుత్వంతో పోలిస్తే పరిస్థితి మెరుగుపడిందని, దీన్ని పూర్తిగా నిర్మూలించాలని ఆదేశించారు. గంజాయి నివారణకు రాష్ట్రంలో అమలు చేస్తున్న 'ఈగల్' విధానాన్ని ఒడిశా ప్రభుత్వం కూడా ఆదర్శంగా తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు.

**పేదవాడి కడుపు నింపే అన్న క్యాంటీన్లు**

పేదవాడి ఆకలి తీర్చడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్న ముఖ్యమంత్రి, అన్న క్యాంటీన్ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ నియోజకవర్గాల్లో కూడా ఈ క్యాంటీన్లను విస్తరించనున్నట్లు తెలిపారు. వీటి నిర్వహణ కోసం ఏడాదికి సుమారు రూ.200 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశామని, స్వచ్ఛందంగా విరాళాలు ఇచ్చేందుకు దాతలను ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. పేదలు సంతృప్తిగా, కడుపునిండా భోజనం చేసేలా క్యాంటీన్లను నిర్వహించాలని, అధికారులు స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు.

**ఆవిష్కరణలు, సాంకేతికతపై సరికొత్త ప్రణాళికలు**

రాష్ట్రాన్ని ఆవిష్కరణల కేంద్రంగా మార్చే దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం సూచించారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్టీఐహెచ్) ద్వారా విద్యార్థి దశ నుంచే ఆవిష్కరణల ఆలోచనలను ప్రోత్సహించాలన్నారు. అగస్త్య ఫౌండేషన్ వంటి సంస్థలతో కలిసి పనిచేయాలని, 175 నియోజకవర్గాల్లోని ఎంఎస్ఎంఈ పార్కులతో ఆర్టీఐహెచ్‌ను అనుసంధానించాలని ఆదేశించారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని అల్లూరి, మన్యం, పోలవరం జిల్లాల్లో డ్రోన్ల ద్వారా వైద్య సేవలు అందించే పైలట్ ప్రాజెక్టును చేపట్టాలన్నారు.

'జలధార' కార్యక్రమాన్ని ఉపాధి హామీ పథకంతో అనుసంధానించి సమర్థవంతంగాద

అమలు చేయాలని, పట్టణ ప్రాంతాల్లోనూ ఈ కార్యక్రమాన్ని విస్తరించాలని ఆదేశించారు. చెరువులు నింపే విషయంలో అన్నమయ్య జిల్లాను ఆదర్శంగా తీసుకోవాలని, అవసరమైతే ఇతర జిల్లాల బృందాలకు అక్కడ శిక్షణ ఇప్పించాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఓట్ల తొలగింపుతో ఎన్నికలు ప్రభావమైతే తప్ప ఎన్నికను రద్దు చేయలేం

అధిక సంఖ్యలో ఓట్లను తొలగించినా, ఆ తొలగింపు వల్ల ఎన్నికలు ప్రభావమైతే తప్ప ఎన్నికను రద్దు చేయలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. న్యాయపరమైన జోక్యం అనేది ఎన్నికలను ప్రోత్సహించేలా ఉండాలని తెలిపింది. పశ్చిమ బెంగాల్‌లో నిర్వహించిన 'సర్' ప్రక్రియపై భారత అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఓటరు జాబితాలో కొనసాగే హక్కు ఓటరుకు ఉంటుందని, ఎన్నికలు నిర్వహించాలనే ఒత్తిడితో ప్రక్రియను వక్రీకరించకూడదని పేర్కొంది.అయితే, 'సర్' ప్రక్రియలో ఓట్లు తొలగించారంటూ దాఖలైన పిటిషన్లను విచారించేందుకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. ఈ పిటిషన్లు ఇప్పటికే అప్పిలేట్ ట్రైబ్యునళ్ల ముందు విచారణకు ఉన్నాయని గుర్తు చేసింది.సరైన ప్రక్రియ లేకుండా ఎన్నికల సంఘం ఏకపక్షంగా ఓటర్ల జాబితా నుంచి పేర్లను తొలగిస్తోందని, ఈ తొలగింపులపై దాఖలైన పిటిషన్లను సకాలంలో విచారించడం లేదని పిటిషనర్లు ఆరోపించగా, పిటిషనర్లు ఇప్పటికై ట్రైబ్యునళ్లను ఆశ్రయించారని, కాబట్టి ఈ వాదనల్లో పసలేదని సుప్రీంకోర్టు పేర్కొంది.'సర్' ప్రక్రియపై దాఖలైన పిటిషన్లను విచారించేందుకు కోల్‌కతా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు 19 ట్రైబ్యునళ్లు ఏర్పడినట్లు ఈసీ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. విచారించాల్సిన అప్పీళ్ల సంఖ్య 30 నుంచి 34 లక్షల వరకు ఉంటాయని తెలిపింది.అయితే ఈ అప్పీళ్లను నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరిస్తారా లేక గడువును పొడిగిస్తూనే ఉంటారా అని పిటిషనర్ల తరపు న్యాయవాది ప్రశ్నించారు.ఇరుపక్షాల వాదనలు విన్న సుప్రీంకోర్టు, ఈ దేశంలో

ఓటు రాజ్యాంగపరమైనదే కాకుండా, భావోద్వేగ అంశం కూడా అని పేర్కొంది. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో భాగమని తెలిపింది. ఒక ప్రభుత్వాన్ని ఎంచుకోవడంలో ఇది కీలకమని వ్యాఖ్యానించింది. అలాగే విచారణకు సంబంధించి కాలపరిమితిని నిర్ణయించి ట్రైబ్యునళ్లపై భారం మోపలేమని స్పష్టం చేసింది. అధిక సంఖ్యలో ఓటర్లను తొలగించినా, ఆ తొలగింపు వల్ల ఎన్నికలు ప్రభావమైతే తప్ప ఎన్నికను రద్దు చేయలేమని తెలిపింది.

## ఈ నెల 15న ధరణికోటలో అన్న క్యాంటీన్ ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు

- మొదటి పేజి తరువాయి

భోజనం అందిస్తుండగా, తాజాగా మరో 62 గ్రామీణ క్యాంటీన్లను అందుబాటులోకి తీసుకొచ్చారు. దీంతో మొత్తం క్యాంటీన్ల సంఖ్య 269కి చేరనుంది.ధరణికోటలో ప్రారంభం కానున్న ఈ క్యాంటీన్ ద్వారా స్థానిక ప్రజలు, ముఖ్యంగా రోజువారీ కూలీలు, వ్యవసాయ కార్మికులు కేవలం రూ.5కే నాణ్యమైన భోజనం పొందవచ్చు. సీఎం చంద్రబాబు హాజరయ్యే ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొనే అవకాశం ఉంది. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు ఈ పథకాన్ని విస్తరించి, పేదలకు అండగా నిలవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

# వివేకా హత్య కేసులో సునీత పిటిషన్

## కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐకి హైకోర్టు ఆదేశం

- మొదటి పేజి తరువాయి

ఈ నెల 27వ తేదీలోపు కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశించింది.

వివేకా హత్య కేసులో సీబీఐ దర్యాప్తు తీరుపై సునీత అసంతృప్తి వ్యక్తం చేస్తూ హైకోర్టును ఆశ్రయించారు. దర్యాప్తు సంస్థ పలు అనుమానాస్పద, సందేహాస్పద అంశాలను విస్మరించిందని, కేసులో లోతైన విచారణ జరిపేలా సీబీఐని ఆదేశించాలని ఆమె తన పిటిషన్‌లో అభ్యర్థించారు. సోమవారం ఈ పిటిషన్ విచారణకు రాగా, సీబీఐ తరపు న్యాయవాది వాదనలు వినిపించేందుకు గడువు కావాలని కోరారు. ఇందుకు అంగీకరించిన ధర్మాసనం, ఈ నెల 27లోపు కౌంటర్ దాఖలు చేయాలని స్పష్టం చేస్తూ తదుపరి విచారణను అదే తేదీకి వాయిదా వేసింది. సీబీఐ కౌంటర్ దాఖలు చేశాక, ఇరుపక్షాల వాదనలు

విన్న తర్వాత తదుపరి దర్యాప్తుపై హైకోర్టు తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

దీంతో ఈ కేసులో న్యాయస్థానం ఎలాంటి ఆదేశాలు జారీ చేస్తుందనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

# ఈ రోజు శ్రీకాకుళం జిల్లాకు ఒక చారిత్రాత్మకమైన రోజు

- మొదటి పేజి తరువాయి

హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్‌ను (17439/40) కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ రోజు శ్రీకాకుళం జిల్లాకు ఒక చారిత్రాత్మకమైన రోజని ఆయన అభివర్ణించారు.ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి వారి ఆలయాన్ని, తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పవిత్రక్షేత్రంతో ఈ రైలు అనుసంధానం చేస్తుందని తెలిపారు. దీనివల్ల వేలాది మంది భక్తులకు ప్రయాణం మరింత సులభతరం అవుతుందన్నారు. ప్రయాణికులతో మాట్లాడినప్పుడు వారిలో కనిపించిన ఆనందం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని పేర్కొన్నారు. ఈ రైలు సేవ కేవలం ప్రయాణ సౌకర్యాన్ని మెరుగుపరచడమే కాకుండా, ప్రాంతీయ అభివృద్ధికి కూడా దోహదపడుతుందని వివరించారు.ఈ కొత్త రైలు సేవను సాకారం చేసిన ప్రధాని నరేంద్ర మోదీ, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని ఎన్‌డీఏ డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని అన్నారు. ఇది కేవలం ఒక రైలు మాత్రమే కాదని, శ్రీకాకుళం ప్రజల ఆశలు, ఆకాంక్షలను అభివృద్ధికి అనుసంధానించే కీలక ముందడుగు అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాల్తేర్ డీఆర్ఎం లలిత్ బోహ్రా, ఎమ్మెల్యేలు కూన రవికుమార్, గొండు శంకర్, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్, రైల్వే అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# చంద్రబాబు అవినీతి దాహం వల్ల రాష్ట్రానికి అమరావతి మోయలేని భారంగా మారింది

- మొదటి పేజి తరువాయి

మారిందని మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నాని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తాడేపల్లిలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఏపీ రాజధాని అంశంపై ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు ప్రాంతాల మధ్య రాజధాని ఏర్పాటు చేస్తే వచ్చే ఇబ్బంది ఏమిటని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు తన స్వార్థం కోసం రాష్ట్రాన్ని దివాలా తీసేలా రాజధానిని నిర్మిస్తున్నారని ఆరోపించారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న మంత్రులతో వైసీపీ అధినేత జగన్ ను బూతులు తిట్టిస్తూ, అసత్య ప్రచారాలు చేయిస్తున్నారని మండిపడ్డారు.రాజధాని అనేది సిరిసంపదలను ఇచ్చేలా ఉండాలి తప్ప, అప్పుల పాలు చేసేలా ఉండకూడదని పేర్కొన్నారు. 'మావిగన్' అనే ప్రతిపాదనతో తక్కువ ఖర్చుతో రాజధానిని నిర్మించుకోవచ్చని, దీనిపై ప్రజలు ఆలోచించాల్సిన అవసరం ఉందని సూచించారు. చంద్రబాబుకు విశ్వసనీయత లేదని గతంలో ఎన్టీఆరే స్వయంగా అన్నారని గుర్తుచేశారు. వెన్నుపోటు రాజకీయాలతో, ఎమ్మెల్యేలను కాసులతో కొనుగోలు చేసిన చరిత్ర చంద్రబాబుదని దుయ్యబట్టారు. గతంలో ఆయన కేబినెట్‌లోని మంత్రులే ఆయనను తీవ్రంగా విమర్శించారని అన్నారు.చంద్రబాబు అంతులేని అవినీతితో రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని పేర్ని నాని హెచ్చరించారు. అమరావతి విషయంలో ప్రస్తుత ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు భవిష్యత్తులో రాష్ట్రానికి తీరని నష్టం కలిగిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# ఇక సెలవు.. ముగిసిన ఆశా భోస్లే అంత్యక్రియలు

- మొదటి పేజి తరువాయి

రాజకీయ నాయకులు శివాజీ పార్క్ శ్మశానవాటికకు చేరుకుని ఆశా భోస్లే పార్థివ దేహానికి కడసారి నివాళులు అర్పించారు.

అంతకముందు ఆశా భోస్లే నివాసం నుంచి దాదర్‌లో ఉన్న శివాజీ పార్క్ శ్మశానవాటిక వరకు భారీ జనసందోహం నడుమ ఆమె అంతిమయాత్ర సాగింది. భారత సంగీత శిఖరాన్ని కడసారి చూసేందుకు పలువురు క్రీడా, సినీ, రాజకీయ ప్రముఖులు, అభిమానులు అంతిమయాత్రలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముంబై గల్లీలన్ని ఆశాభోస్లే అమరా హే నినాదాలతో మారుమోగిపోయాయి. అశ్రునయనాలతో గాన కోకిలకు అభిమానులు కన్నీటి వీడ్కోలు పలికారు. కాగా, అనారోగ్యంతో భారత సంగీత శిఖరం, లెజెండరీ సింగర్ ఆశా భోస్లే (92) ఏప్రిల్ 12న కన్నుమూసిన విషయం తెలిసిందే. ముంబైలోని బ్రీచ్ కాండీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించడంతో ఆమె తుది శ్వాస విడిచారు. మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్?తో ఆమె మరణించినట్లు వైద్యులు వెల్లడించారు.

# ఇటువైపు వస్తే నాశనమే

- మొదటి పేజి తరువాయి

ఇరాన్ నౌకలు వస్తే వాటిని తక్షణమే ధ్వంసం చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఇరాన్ ఓడరేవులకు వద్దకు నౌకలు రావాలంటే తమ అనుమతి తీసుకోవాల్సిందేనని హుకుం జారీ చేశారు. ఇరాన్ ఓడరేవులకు వచ్చే, పోయే అన్ని సముద్ర మార్గాలను మూసివేస్తూ అమెరికా సైన్యం నిర్దేశించిన గడువు ప్రకారం ఈ దిగ్బంధం ప్రారంభమైంది. "మా దిగ్బంధం సమీపంలోకి ఏ ఒక్క ఇరాన్ నౌక వచ్చినా, దానిని వెంటనే తుడిచిపెట్టేస్తాం" అని ట్రంప్ హెచ్చరించారు.అయితే, అమెరికా చర్యను ఇరాన్ తీవ్రంగా ఖండించింది. అంతర్జాతీయ జలాల్లో నౌకల కదలికలపై ఆంక్షలు విధించడం చట్టవిరుద్ధమని ఇరాన్ సాయుధ దళాలు పేర్కొన్నాయి.

మరోవైపు, పాకిస్థాన్‌లో అమెరికాతో జరిగిన చర్చలు విఫలమయ్యాయని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ తెలిపారు. అమెరికా వైఖరి వల్లే చర్చలు ముందుకు సాగలేదని ఆయన ఆరోపించారు.ఇదిలా ఉండగా, ఇజ్రాయెల్ సైన్యం దక్షిణ లెబనాన్‌పై బాంబు దాడులు ప్రారంభించింది. మరూబ్ పట్టణంలో జరిగిన దాడుల్లో కనీసం నలుగురు మరణించారు. హెజ్బొల్లాతో ఘర్షణలు కొనసాగుతుండటంతో బింట్ జెబిల్ పట్టణ ప్రవేశ మార్గాలను ఇజ్రాయెల్ సైనికులు స్వాధీనం చేసుకున్నారు. దీంతో ఈ ప్రాంతంలోనూ ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి.

# హైదరాబాద్ నగరంలో రికార్డు స్థాయికి విద్యుత్ వినియోగం

- మొదటి పేజి తరువాయి

పరిధిలో అత్యధిక విద్యుత్ వినియోగం నమోదైనట్లు టీజీఎస్పీడీసీఎల్ తెలిపింది. నేడు సాయంత్రం 16.01 గంటలకు జీహెచ్ఎంసీ పరిధిలో 4,381 మెగావాట్ల గరిష్ఠ విద్యుత్ వినియోగం నమోదైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఇప్పుడిప్పుడే ప్రారంభమైనప్పటికీ, ఇప్పటి వరకు ఇది అత్యధికం.గ్రేటర్ హైదరాబాద్ చరిత్రలో 2026 మార్చి 3వ తేదీన 4,421 మెగావాట్ల విద్యుత్ వినియోగంతో ఇప్పటి వరకు ఆల్ టైమ్ రికార్డుగా ఉంది. రోజురోజుకు డిమాండ్ పెరుగుతున్నప్పటికీ గ్రిడ్ స్థిరత్వాన్ని కాపాడుతూ వినియోగదారులకు అవాంతరాలు ఎదురుకాకుండా విద్యుత్ సరఫరా సాగిస్తున్నట్లు టీజీఎస్పీడీసీఎల్ తెలిపింది. భవిష్యత్తులో మరింత డిమాండ్ పెరిగినా సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించింది.

## మంగ్లీ వర్సెస్ అడ్వకేట్ సుబ్బారావు

### పంజాగుట్ట పోలీసుల కీలక వివరణ

- మొదటి పేజి తరువాయి

మీడియాకు పూర్తి వివరాలను వెల్లడించారు.ఈ వివాదం వెనుక ఒక పెద్ద ఫైనాన్స్ స్కామ్ ఉందనే వార్తలపై సీఐ స్పందిస్తూ... ఇప్పటివరకు తమకు ఆ స్కామ్‌కు సంబంధించి ఎలాంటి అధికారిక ఫిర్యాదులు అందలేదని స్పష్టం చేశారు. బాధితులుగా చెప్పుకుంటున్న వారు కూడా ఈ స్టేషన్ పరిధిలోకి రారని తెలిపారు. కొంతమంది బాధితులతో కలిసి సుబ్బారావు స్టేషన్‌కు వచ్చిన సమయంలో, ఆయన మద్యం సేవించి ఉన్నట్లు గుర్తించామని చెప్పారు. తక్షణమే నిర్వహించిన బ్రీత్ అనలైజర్ టెస్టులో 27 ఎంజీ ఆల్కహాల్ శాతం నమోదైనట్లు వెల్లడించారు. టెస్ట్ చేస్తున్న సమయంలో సుబ్బారావు మీడియా సాక్షిగా హంగామా సృష్టించారని, పోలీసుల విధులకు ఆటంకం కలిగించేలా ప్రవర్తించారని పేర్కొన్నారు. ప్రస్తుతానికి రెండు వర్గాల ఫిర్యాదులను నిశితంగా పరిశీలిస్తున్నామని, చట్టప్రకారం నిష్పక్షపాతంగా దర్యాప్తు కొనసాగిస్తామని పంజాగుట్ట సీఐ తెలిపారు.

పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా। తిరుపతి జిల్లా। చిత్తూరు జిల్లా। వై.ఎస్.ఆర్. కడప జిల్లా।

# మత్స్యకారుల జీవనోపాధితో చెలగాటమాడుతున్న కూటమి ప్రభుత్వం

## ఈ నెల 15న జగన్మోహన్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయండి

## కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి

కావలి ఆర్సి ఇంచార్జ్ పెన్ పవర్ ఏప్రిల్ 13 తీర ప్రాంతంలోని 164 గ్రామాల మత్స్యకారుల జీవితాలతో, వారి జీవనోపాధితో కూటమి ప్రభుత్వం చెలగాటమాడుతుందని కావలి మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం ప్రతాప్ కుమార్ రెడ్డి నివాసంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో మత్స్యకార నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం ఏదైనా మంచి జరిగింది అంటే అది జగన్మోహన్ రెడ్డి ద్వారానే జరిగిందని గర్వంగా చెప్పుకోవచ్చు అన్నారు. 976 కిలోమీటర్లు తీర ప్రాంతంలో పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు నిర్మిస్తే అభివృద్ధి జరుగుతుందని భావించి జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ను నిర్మించడం జరిగిందన్నారు. ఫిషింగ్ హార్బర్ ను మత్స్యకారుల ఆస్తిగా హక్కుగా వారికే చెందాలని గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో నిర్మించినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో 95 శాతం హార్బర్ పనులను పూర్తి చేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఫిషింగ్ హార్బ్రరు ను ఎలాంటి అభివృద్ధి చేయకుండా దానిని ప్రైవేటుపరం చేయాలని చూడడం దురదృష్టకరమన్నారు. ఈ ఫిషింగ్ హార్బర్ లాగే రాష్ట్రంలోని అన్ని హార్బర్లను ప్రైవేట్ పరం చేసేందుకు కూటమి ప్రభుత్వం కుట్రలు పన్నుతుందన్నారు. జగన్మోహన్ రెడ్డి మత్స్యకారులకు ఆస్తిగా ఇచ్చిన జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ను ప్రైవేట్ పరం చేయడంపై మత్స్యకారులు ఎవరూ సమ్మతంగా లేరన్నారు. లోకేష్ వచ్చి వెళ్లిన వెంటనే అధికారులు, పోలీస్ వ్యవస్థ, టిడిపి నేతల సహకారంతో బోట్ల తరలింపు జరిగిందని మత్స్యకారులు కూటమి ప్రభుత్వంపై ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు. ఈ నెల 15 న జువ్వలదిన్నెలో ఉదయం 10 గంటలకు జగన్మోహన్ రెడ్డి పర్యటన ఉంటుందని, ఈ పర్యటనలో మత్స్యకారులతో సమావేశం, ముఖాముఖి కార్యక్రమాలు ఉంటాయన్నారు. జగన్మోహన్ రెడ్డి పర్యటనకు కావలి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. అలాగే మత్స్యకార



యువత, మహిళలు, కాపులు, పెద్దలతో పాటు మత్స్యకార కుటుంబాలన్నీ జగనన్న పర్యటనకు హాజరుకావాలని ఆహ్వానం పలుకుతున్నట్లు తెలిపారు. అనంతరం మత్స్యకార నేతలు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సమయంలో మత్స్యకారులకు జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ నిర్మించి ఇస్తారని మాట ఇచ్చాడన్నారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకుని అధికారంలోకి వచ్చిన వెంటనే ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి నిర్మించినట్లు తెలిపారు. అలాగే గత ప్రభుత్వంలో కరోనా సమయంలో మత్స్యకారులకు జగన్మోహన్ రెడ్డి ఎంతో అండగా నిలిచాడని అన్నారు. అయితే ప్రస్తుతం జువ్వల దీన్నే ఫిషింగ్ హార్బర్ స్థలాన్ని సాగర్ డిఫెన్స్ కంపెనీకి ప్రభుత్వం ఇవ్వడం మత్స్యకారులకు అన్యాయం చేసినట్లేనని పేర్కొన్నారు. రాత్రికి రాత్రే బోట్లను మాయం చేయడం కూడా దుర్మార్గమని, బోట్ల తరలింపు విషయం స్థానిక ఎమ్మెల్యే తో పాటు కూటమి నాయకులకు తెలియకుండా జరిగిందా అని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డికి మత్స్యకారుల సమస్యలను విన్నవించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధిక యూరియా వాడకం పంటలకు చేటు : వింజమూరు ఏడిఏ శేషగిరిరావు

కావలి ఆర్సి ఇంచార్జ్ పెన్ పవర్ ఏప్రిల్ 13 రైతులు తాము సాగు చేస్తున్న వివిధ రకాల పంటలలో అధిక యూరియా వాడడం వలన పంటలకు కీడు సంభవించడమే కాకుండా నేల సారం దెబ్బతింటుందని వింజమూరు ఏడిఏ శేషగిరిరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జలదంకి మండల వ్యవసాయ అధికారిణీ ఎం శ్రీ వాణి తో కలిసి బి కే అగ్రహారం రైతుసేవ కేంద్రంలో రైతులకు అధిక యూరియా వాడకం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ యూరియా ఎక్కువ వేసిన పైరుకు చీడపీడల బెడద ఎక్కువగా ఉంటుందన్నారు. అంతేకాక పెట్టుబడి ఖర్చులు కూడా పెరుగుతాయని అన్నారు. రసాయనిక ఎరువులు అధికంగా వాడడం వలన పర్యావరణం దెబ్బతినడంతో పాటు నేల సారం తగ్గిపోతుంది అని వివరించారు. రైతులు తమ పంటలకు అధికారులు సిఫార్సు చేసిన మేరకే యూరియా వాడాలన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి అధికంగా యూరియా వాడకం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గ




చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీఏఏ శ్రీహరి బాబు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమం, ఆర్థికాభివృద్ధికి తెలుగుదేశం పార్టీ సమగ్ర ప్రణాళిక

## వైసిపి ఉనికి కోసమే జగన్ జువ్వలదిన్నె పర్యటన

## కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి

కావలి ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ ఏప్రిల్ 13 మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేసేది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని, అందుకే మత్స్యకారులు ఎప్పుడూ తెలుగుదేశం పార్టీకి అండగా నిలబడుతున్నారని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. సోమవారం కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమం, ఆర్థికాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతుందని అన్నారు. బీజేపీ--జనసేన--తెలుగుదేశం సంకీర్ణ ప్రభుత్వం మత్స్యకారుల జీవితాల్లో స్థిరమైన మార్పు తీసుకురావడమే లక్ష్యంగా పలు కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. మత్స్యకార భరోసా పథకాన్ని రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు పెంచినట్లు ఆయన వెల్లడించారు. ఈ నెల 15వ తేదీన అర్హులైన మత్స్యకారుల ఖాతాల్లో నేరుగా నిధులు జమ చేయనున్నట్లు తెలిపారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం అధిక శాతం లబ్ధిదారులకు ఈ పథకం అందుతున్నదని చెప్పారు. అభివృద్ధి కార్యక్రమాలపై అపోహలు సృష్టిస్తూ మత్స్యకారులలో అయోమయం కలిగించే ప్రయత్నం వైసీపీ నేతలు చేస్తున్నారని ఆరోపించారు. గత ఐదు సంవత్సరాల్లో మత్స్యకారుల సంక్షేమానికి వైసీపీ తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. మత్స్యకారుల పై ప్రేమతో కాకుండా, కేవలం వైసీపీ తమ పార్టీ ఉనికిని కాపాడుకోవడం కోసం జగన్ ను జువ్వలదిన్నె కు తీసుకొని వస్తున్నారని విమర్శించారు. జగన్ కార్యక్రమానికి మత్స్యకారులు ఎవ్వరూ ముందుకు రాకపోవడంతో, బయటి నేతలను, కార్యకర్తలను తీసుకొని వచ్చే ప్రయత్నాలు చేయడం సిగ్గుచేటన్నారు. ఇలాంటి జిమ్మిక్కుల వలన ప్రజలు పూర్తిగా తిరస్కరిస్తారని అన్నారు. మత్స్యకారుల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలు మానుకోవాలని, వైసీపీ నాయకులు ఇప్పటికైనా వాస్తవాలు మత్స్యకారులకు తెలియజేయాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, యువనేత నారా లోకేష్, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సూచనలతో పాటు దేశ ప్రధాని నరేంద్ర మోడీ మద్దతుతో మత్స్యకార రంగానికి ప్రాధాన్యం పెరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మత్స్యకారులకు వలలు, పడవలు, ఇంజన్లు కొనుగోలు కోసం 60 శాతం వరకు సబ్సిడీ అందిస్తున్నామని తెలిపారు. కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో 80 శాతం వరకు ఆర్థిక సహాయం లభిస్తున్నదని చెప్పారు. ప్రధానమంత్రి మత్స్యకార యోజన కింద రూ.1.20 కోట్ల విలువైన ఆధునిక పడవలను అందజేస్తున్నట్లు వెల్లడించారు. కావలి నియోజకవర్గంలో ఇటీవల 170



మంది మత్స్యకారులకు మోటార్లపై 40 శాతం సబ్సిడీ ఇచ్చినట్లు వివరించారు. జువ్వలదిన్నెలో 115 ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణంలో ఉన్న ఆధునిక ఫిషింగ్ హార్బర్ మత్స్యకారుల భవిష్యత్తును మారుస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం రూ.158 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ.150 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. హార్బర్‌లో ఆధునిక జెట్టీలు, లోడింగ్--అన్‌లోడింగ్ సదుపాయాలు, కోల్డ్ స్టోరేజ్ యూనిట్లు, ఫిష్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. దీని ద్వారా మత్స్యకారులకు సరైన ధరలు లభించి, దళారులపై ఆధారపడాల్సిన అవసరం తగ్గుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా హార్బర్ పరిధిలో సాగర్ డిఫెన్స్ సంస్థకు 29 ఎకరాల భూమి కేటాయించడం ద్వారా సాంకేతిక సేవలను అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు. సముద్రంలో వాతావరణ హెచ్చరికలు, సైక్లోన్ సమాచారం, చేపల నిల్వ ప్రాంతాలపై శాటిలైట్ వివరాలు, తప్పిపోయిన పడవల గుర్తింపు వంటి సేవలు అందించబడతాయని చెప్పారు. దీని ద్వారా మత్స్యకారుల భద్రత మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపరచడం, వారి ఆదాయాన్ని పెంచడం, సాంకేతికతతో భద్రతను పెంపొందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని మత్స్యకారులు అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, బోగోలు మండల టీడీపీ అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, కోడూరు వెంకటేశ్వర్లు రెడ్డి, రేబాల శంకర రెడ్డి, మేడా క్రిష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తడి,పొడి చెత్త నిర్వహణ కేంద్రం నిర్మాణానికి భూమిపూజ

పలమనేరు,పెన్ పవర్, ఏప్రిల్ 13, తడి,పొడి చెత్త నిర్వహణ కేంద్రం నిర్మాణానికి భూమిపూజ నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి తెలిపారు. పట్టణంలోని గొబ్బిళ్ళ కోటూరు వద్దనున్న కంపోస్ట్ యార్డు నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము మరియు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యములో తడి మరియు పొడి చెత్త వ్యర్థాల శుద్ధి సౌకర్యాల ఏర్పాటు కేంద్రాన్ని నిరుస్తున్నట్లు తెలిపారు.అందులో భాగంగానే భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చే ఈ ప్రొక్యూర్మెంట్ ద్వారా తడి మరియు పొడిచెత్త వ్యర్థాల నిర్వహణ లయన్ సెక్యూరిటీ గార్డ్ సర్వీసెస్(లీడ్ మెంబెర్) జె.వి.రఘురాం హ్యూమ్ పైప్స్ ప్రైవేటు లిమిటెడ్,గుంటూరు మరియు జె.వి. హెచ్.ఆర్.స్క్వేర్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా పురపాలక సంఘపరిధిలో తడిచెత్త 11 టి.పి.డి.మరియు పొడిచెత్త



9 టి.పి.డి మొత్తముగా రోజుకు 20 టన్నులు నిర్వహించి మే 2026 చివరకు పూర్తి స్థాయిలో తడి మరియు పొడి చెత్త వ్యర్థాలను శుద్ధి చేస్తామని అందుకు అనుగుణముగా సుమారు రూ.1.61 కోట్ల వ్యయముతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఇందుకు సంబంధించిన కంపెనీల ప్రతినిధులతో ఇక్కడ అంచనాలు వేసి,తగిన ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు. ఇందులో అసిస్టెంట్ ఇంజనీర్ శిరీష,శానిటరీ ఇన్స్పెక్టర్ బాబురెడ్డి నాయక్,పురపాలక సంఘ సిబ్బంది, సచివాలయ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.


# నెల్లూరు పాలెంలో విస్తృతంగా కార్డన్ సెర్చ్



ఆత్మకూరు పెన్ పవర్ ఏప్రిల్ 13. ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని నెల్లూరుపాలెం ముస్లిం కాలనీలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. నెల్లూరు జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాలతో ఆత్మకూరు డీఎస్పీ కే. వేణుగోపాల్ సూచనలతో ఆత్మకూరు సంగం సిఐలు గంగాధర్, శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఈ ప్రాంతంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ఇద్దరు సీఐలు 8 మంది ఎస్ఐలు 40 మంది పోలీసులు పాల్గొన్నారు.. ప్రతి ఇంటిని పరిశీలించి ఇక్కడ నివసించి వారి వివరాలు తెలుసుకుంటూ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులకు సీఐ గంగాధర్ పలు సూచనలు చేశారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సరైన పత్రాలతో వాహనాలు కలిగి ఉండాలని,సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి అసాంఘిక

కార్యక్రమాలకు పాల్పడకుండా కొత్త వ్యక్తుల సంచారం పై పర్యవేక్షణ చేయాలంటూ స్థానికులకు సూచించారు. ఈ తనిఖీ లో సరైన పత్రాలు లేని 50 స్కూటర్లు, మూడు కార్లు, నాలుగు ఆటోలను స్వాధీనం చేసుకున్నారు..

# తీరిన బస్సు ప్రయాణ సమస్య







బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ ఏప్రిల్ 13. బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ను, పునః నిర్మాణం చేపడుతున్న మున్సిపల్ మార్కెట్ ను ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సందర్శించారు. బస్టాండ్ కూడలిలో బస్సులు ఆపడం లేదని దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు, వృద్ధులు, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ప్రయాణికులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా బస్టాండ్ కూడలిలో బస్సులు ఆపాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఎక్కడ కూడా అసౌకర్యానికి గురికాకూడదు తమకు ప్రజల సౌకర్యమే ముఖ్యమన్నారు. బస్టాండ్ కూడలిలో బస్సులు ఆపకపోవడంతో విద్యార్థులు వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తమ దృష్టికి తీసుకొని వచ్చారని చెప్పారు. నేటి మధ్యాహ్నం నుండే బస్టాండ్ కూడలిలో బస్సులు ఆపాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. పీ ఫోర్ విధానంలో నిర్మించిన మార్కెట్ను ఈనెల 19, 20 తేదీల్లో ప్రారంభించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా గిఫ్ట్ గా అందజేస్తామన్నారు. మార్కెట్లో మొదటి నుంచి ఉన్న వ్యాపారస్తులకు లాటరీ ద్వారా రూములను కేటాయించి మిగిలిన రూములు చిరు వ్యాపారస్తులకు ఆక్షన్ ద్వారా అందజేస్తామన్నారు. ఆక్షన్ లో పాడిన వారే షాపు ఏర్పాటు చేసుకోవాలని సబ్ లీజ్ కి ఇస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజా ప్రతినిధులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేసిన పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ రఫీ

నాయుడుపేట, పెన్ పవర్, ఏప్రిల్ 13 నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని ఎల్.ఏ సాగరం ఎస్సీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని ఇద్దరు విద్యార్థులకు 786 సేవా సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం అధ్యక్షులు,పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ రఫీ ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు.పాఠశాల హాజరు మార్కులు ప్రవర్తన ఆధారంగా ఉపాధ్యాయులు ఎంపిక చేసిన విద్యార్థులు దొండపూడి ఏంజెల్, చార్లీ కిరణ్ లకు సైకిళ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా షేక్ రఫీ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు.వచ్చే ఏడాది ప్రతి తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ఇద్దరికి మొత్తం 10 మంది విద్యార్థులకు తిరుపతిలోని బ్లూ ల్యాండ్ వాటర్ పార్క్ విహారయాత్రకు తన సొంత నిధులతో పంపిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల




ప్రధానోపాధ్యాయులు జ్ఞాన ప్రసన్న,ఉపాధ్యాయులు పాలేటి చంద్రయ్య,స్కూల్ పేరెంట్ కమిటీ చైర్మన్ సుబ్రహ్మణ్యం,వైస్ చైర్మన్ నజియా,786 సేవా సంఘం సభ్యులు షరీఫ్, మహమ్మద్,రాంకీ,విజయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ అంటే కూటమినేతలకు వణుకు ఎందుకు

## మత్స్యకారులకు ద్రోహం తలపెడుతున్న కూటమి ప్రభుత్వం

## కావలి పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి

కావలి ఆర్ సి ఇంచార్జి పెన్ పవర్ ఏప్రిల్ 13 మత్స్యకారులకు ద్రోహం తలపెడుతున్న కూటమినేతలకు జగన్ పేరు చెబితేనే వణుకు పుడుతుందని కావలిపట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి అన్నారు. కావలి పట్టణంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో కావలి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ రామిరెడ్డి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు 40 వార్డుల వైఎస్ఆర్సిపి ఇన్చార్జిలు తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి వార్డు ఇన్చార్జిలు మాట్లాడుతూ ప్రజలను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వానికి గట్టిగా బుద్ధి చెప్పే సమయం వచ్చిందన్నారు. కావలి నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ శక్తిని మరోసారి చూపించేందుకు 40 వార్డుల ఇన్చార్జిలు సిద్ధమైనట్లు తెలిపారు పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, అధ్యక్షుడు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదేశాలతో రేపు అనగా ఏప్రిల్ 15న జువ్వలదిన్నె వద్ద జరిగే కార్యక్రమానికి భారీగా ప్రజల రావాలని కోరారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు మత్స్యకారులకు చేసిన మేలు మాటల్లో చెప్పలేనిది అన్నారు. కానీ ఈరోజు కూటమి ప్రభుత్వం మాత్రం హామీల పేరుతో మోసపూరిత రాజకీయాలు చేస్తుందన్నారు. ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తూ నెరవేర్చలేని హామీలు ఇస్తూ మత్స్యకారుల జీవితాలతో ఆటలాడుతుందని విమర్శించారు. మత్స్యకారుల సంక్షేమం పేరుతో గొప్పలు చెప్పుకుంటున్న కూటమి ప్రభుత్వం వాస్తవానికి వారి జీవనోపాధిని దెబ్బతీస్తోందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రకటనలు



చేస్తున్నారని మండిపడ్డారు. ఈరోజు ప్రభుత్వం ఇస్తున్న హామీలు చూస్తే నవ్వొస్తోందన్నారు. అమలు చేయలేని మాటలు చెబుతూ మత్స్యకారులను మోసం చేస్తున్నారు అన్నారు. ఈనెల 15న జువ్వలదిన్నెలో జరిగే జగన్ పర్యటనకు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కావలి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి శక్తిని మరోసారి చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, వార్డు ఇన్చార్జులు పాల్గొన్నారు.

# సబ్సిడీపై ఇస్తున్న మామిడి కవర్ల పంపిణీలో గందరగోళం

పలమనేరు,పెన్ పవర్, ఏప్రిల్ 13, రాష్ట్ర ప్రభుత్వం మామిడి రైతులకు 50శాతం సబ్సిడీపై అందిస్తున్న కవర్లు ముందుగా పేరు నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే పంపిణీ చేస్తున్నట్లు అధికారులు చెప్పడంతో కొంతమంది రైతుల్లో గందరగోళం నెలకొంది. మండలం లోని టి.వడ్డూరు రైతుసేవా కేంద్రం నందు సోమవారం ఉద్యానవనశాఖ అధికారిని మౌనిక ఆధ్వర్యంలో మండలంలోని కొంతమంది రైతులకు మాత్రమే సబ్సిడీతో మామిడికాయల కవర్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.అయితే ఇక్కడ పేరు నమోదు ప్రక్రియ ఎప్పటి నుండీ చేస్తున్నారు, అధికారులు ఈ సమాచారాన్ని ఎప్పుడు చెప్పారు,ఎవరికి చెప్పారు,ఎన్ని కవర్లు మండలానికి వచ్చాయి? అన్న రైతుల ప్రశ్నలకు అధికారులతో బాటు ఇందులో పాల్గొన్న నాయకుల నుండీ సరైన సమాధానం రాలేదు.



రైతులందరికీ కవర్లు అందిస్తాం

చివరకు ఉద్యానవనశాఖ అధికారిని మౌనిక మాట్లాడుతూ.. రైతులకు ముందస్తు సమాచారం అందించడంలో లోపం జరిగిందని,కానీ త్వరలో మామిడి రైతులందరికీ కవర్లు అందిస్తామని చెప్పడంతో రైతులు శాంతించారని తెలిసింది.కాగా ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు నాగరాజరెడ్డి,సింగల్ విండో చైర్మన్ వెంకట మునిరెడ్డి,కవీంద్ర నాయుడు,రామ్మూర్తి నాయుడు,పూర్ణచంద్ర నాయుడు,శరవణ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కనకదుర్గమ్మ ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం





బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ ఏప్రిల్ 13. చేసిన పనులు చెప్పుకోవడం మా నైజం కాదు దేవాలయాలకు అవసరమైన పనులను తాము ముందుగా చెప్పడం గాని తమ కోరికలు తీరుస్తే మొక్కులు చెల్లించి ఉంటామని ప్రార్థించడం కానీ జరగదని వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి అన్నారు బుచ్చిరెడ్డిపాలెం శ్రీ కనకదుర్గమ్మ ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారానికి హాజరై ఆమె మాట్లాడారు ఏ ఈ పని చేస్తే బాగుండు అన్న సమాచారం వస్తే అది దేవుని ఆదేశంగా భావిస్తూ తాము ఆ పనులను నిర్వహించడం జరుగుతుందని అంతేగాని తాము ఫలానాలయానికి ఎంత ఇచ్చామో చెప్పడం తమ నైజం కాదని అన్నారు శ్రీ కనకదుర్గమ్మ ఆలయ నిర్మించిన కత్తుల రామరాజు తన వారసులకు దేవాలయాన్ని అప్పగించి వెళ్లడం ఆయన చేసుకున్న పుణ్యమన్నారు ఇక జొన్నవాడ దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్గా రెండు పర్యాయాలు పనిచేసిన పుట్ట లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు ఈ ఆలయానికి బోర్డు చైర్మన్ గా నియమితులు కావడం హర్షనీయమన్నారు 50 మంది సభ్యులతో ఏర్పడిన ఈ బోర్డు పాలనలో అమ్మవారి గుడి అభివృద్ధి చెందాలని కాంక్షించారు ఇంకా ఈ కార్యక్రమంలో తెలంగాణ కర్ణాటక ఆంధ్రకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్తలు పాల్గొన్నారు శ్రీ కనకదుర్గమ్మ ఆలయ కమిటీ లో నియమితులైన అందరూ ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది

# బుచ్చి లో కార్డెన్ సర్చ్ నిర్వహించిన సీఐ శ్రీనివాసరావు





బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ ఏప్రిల్ 13. బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలోని మంగళకట్ట ప్రాంతంలో కార్డెన్ సర్చ్ నిర్వహించిన సిఐ శ్రీనివాస రావు, ఎస్ఐ సంతోష్ రెడ్డి ముగ్గురు సీఐ లు ఆరుగురు ఎస్ఐ లు 50 మంది సిబ్బందితో కార్డెన్ సర్చ్ ప్రతి ఇంటికి వెళ్లి అనుమానస్పద వ్యక్తులపై ఆరా తీసిన పోలీసులు ప్రాంతంలో జల్లెడ పట్టి సరైన పత్రాలు లేని 20 వాహనాలు స్వాధీనం సిఐ శ్రీనివాసరావు కామెంట్స్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కార్డెన్ సెర్చ్ నిర్వహించాం మంగళ కట్ట ప్రాంతంలో కొత్త వ్యక్తులు మరియు గంజాయి, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు మూలాలు ఎక్కడైనా ఉన్నాయా అని ఉద్దేశంతో కార్డెన్ సెర్చ్ నిర్వహించాం ఈ దాడుల్లో సరైన పత్రాలు లేని వాహనాన్ని సీజ్ చేశాం వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ప్రజలకు సూచించారు ఎండాకాలంలో రాత్రిపూట దొంగతనం జరిగే అవకాశం ఉందని జాగ్రత్తగా ఉండాలని తెలియజేశాం త్వరలోనే ప్రజల సహకారంతో మంగళ కట్ట ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం అని సీఐ శ్రీనివాస రావు వివరించారు

# యువతకు విపిఆర్ ఫౌండేషన్ అండగా వుంటుంది

## యువత క్రమశిక్షణతో కూడిన క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలి.

## టాస్ వేసి మ్యాచ్ ప్రారంభించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ ఏప్రిల్ 13. బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని దామరమడుగు గ్రామంలో క్రీడా ఉత్సాహం వెల్లివిరిసింది. వి.పి.ఆర్ ఫౌండేషన్ సహకారంతో డాక్టర్ అర్జున్ రెడ్డి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నెల్లూరు పార్లమెంటరీ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ క్రీడా ప్రాంగణాన్ని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిసందర్శించారు. ఈ సందర్భంగా ఆమెకు స్థానిక నాయకులు మరియు క్రీడాకారులు ఘనస్వాగతం పలికారు. క్రీడా ప్రాంగణానికి చేరుకున్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి క్రీడాకారులను పరిచయం చేసుకుని టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభను వెలికితీసేందుకు పార్లమెంటరీ స్థాయిలో ఇటువంటి భారీ టోర్నమెంట్ నిర్వహిస్తున్న డాక్టర్ అర్జున్ రెడ్డి యూత్ సభ్యులను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. యువతను సన్మార్గంలో నడిపించేందుకు వారిలోని నైపుణ్యానికి పదును పెట్టేందుకు వి.పి.ఆర్ ఫౌండేషన్ ద్వారా ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఆమె ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. క్రీడలు కేవలం వినోదం మాత్రమే కాదని శారీరక దృఢత్వానికి మరియు మానసిక ఉల్లాసానికి ఎంతో తోడ్పడతాయన్నారు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి యువత క్రమశిక్షణతో కూడిన క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక



ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో యువత మరియు క్రీడా అభిమానులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి



మంగళగిరి :పలనాడు జ్యోతి: మొక్కజొన్న, జొన్న, పెసర, మినుము, సెనగ తదితర పంటల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరలకు కొనుగోలు చేయాలని కోరుతూ సోమవారం రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మంగళగిరి డిప్యూటీ తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆయా పంటలకు మద్దతు ధర ప్రకటించి మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తామని ప్రకటించడం జరిగిందని విన్నవించారు. ఎక్కడ మొక్కజొన్న తదితర పంటలకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదని తెలిపారు. మరోవైపు కేంద్ర మద్దతు ధర లేని తిథి ఉందని విన్నవించారు. ఈ నేపథ్యంలో మొక్కజొన్నకు మద్దతు ధర 2400 రూపాయలు ఉండగా ప్రైవేట్ వ్యాపారులకు 1600 రూపాయల నుండి 1700 రూపాయలకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. కౌలు రైతులు, రైతులు, అధిక వడ్డీలకు అప్పుచేసి అనేక ఇబ్బందులు పడి పంటలు పండించి అప్పుల పాలు అవుతున్నారని విన్నవించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పంటలకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు కొనుగోలు చేయాలని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు జె వి రాఘవులు, రైతు సంఘం మంగళగిరి మండల కార్యదర్శి వల్లూరి భారతి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకురాలు బి కోటేశ్వరి, సిఐటియు పట్టణ కన్వీనర్ ఎం బాలాజీ, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి బాలకృష్ణ, వివిధ ప్రజా సంఘాల నాయకులు యు దుర్గారావు, కే గోపాల్ రెడ్డి, జి రామారావు, జి అజయ్ కుమార్, కే ఝాన్సీ, సింహాద్రి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో చలివేంద్రం ప్రారంభించిన కలెక్టర్





గుంటూరు,పెన్ పవర్ ఏప్రిల్ 13 సోమవారం కలెక్టరేట్ ఆవరణలో చలివేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తో కలిసి ప్రారంభించారు. పీజీఆర్ఎస్ కు విచ్చేసిన దరఖాస్తుదారులకు మజ్జిగ కూడా పంపిణీ చేశారు. వేసవి ఎండలు దృష్ట్యాహౌకలెక్టరేట్హౌఅవరణ లోని వివిధ శాఖల కార్యాలయాలకు వచ్చే సందర్శకుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రతి సోమవారం చలివేంద్రంలో నీరు, మజ్జిగ పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. వేసవి ఎండలు తీవ్రత దృష్ట్యా రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ జారీ చేసిన ఆరోగ్య భద్రత సూచనలు ప్రతి ఒక్కరు ఖచ్చితంగా పాటించాలన్నారు.

చేయవల్సిన పనులు

తీవ్రమైన ఎండలో బయటకు వెళ్ళినప్పుడు తలతిరుగుట, వాంతులు ఇతర అనారోగ్య సమస్యలు ఏర్పడితే వడదెబ్బగా గుర్తించి జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఎండ తీవ్రత తగలకుండా తలపై టోపి పెట్టుకోవాలని లేదా రుమాలు కట్టుకోవాలన్నారు. తెలుపు రంగు గల కాటన్ వస్త్రాలను ధరించడం శ్రేయస్కరం అన్నారు. ఎండలో నుంచి వచ్చిన వెంటనే నీరు గాని, నిమ్మరసం గాని, కొబ్బరినీరు గాని త్రాగాలన్నారు. వడదెబ్బకు గురైన వారు సాధారణ స్థితికి రానిచో శీతల వాతావరణంలో దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని చెప్పారు. ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోజ్ – ఓ ఆర్ యస్ కలిపిన నీటిని తాగించాలన్నారు.

చేయకూడనివి

బాలింతలు, చిన్న పిల్లలు, వయో వృద్ధులు ఎండ ఎక్కువగా ఉన్నప్పుడు బయట తిరగరాదన్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల మధ్యకాలంలో బయట ఎక్కువ శారీరక శ్రమతో కూడిన పనిని చేయరాదన్నారు. అత్యవసర పనులు ఉంటే మినహా బయటకు రావద్దన్నారు. ఎండలో నుంచి వచ్చిన వెంటనే తీపి పదార్థాలు తీసుకోరాదని పేర్కొన్నారు. సూర్యకిరణాలకు, వడగాలికి గురికాకూడదన్నారు. ఎండలో గొడుగు లేకుండా తిరగరాదని సూచించారు.

శీతలపానీయాలు, ఐస్ వంటివి తీసుకుంటే అనారోగ్యానికి గురి అయ్యే అవకాశాలు ఉంటాయని చెప్పారు.ఈహౌకార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, జిల్లా విపత్తుల నిర్వహణ ప్రాజెక్టు డైరెక్టర్ లక్ష్మీ కుమారి, జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ వి జ్యోతి బసు, డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు చెన్నయ్య, డీఎఫ్ఓ శ్రీనివాసరెడ్డి, కలెక్టర్ కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# స్వర్ణ చంద్రగిరి అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి



తిరుపతి :పలనాడు జ్యోతి: స్వర్ణ నారావారిపల్లె అభివృద్ధి నమూనాను ఆదర్శంగా తీసుకొని, స్వర్ణ చంద్రగిరి ప్రాంతాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడానికి జిల్లా అధికారులు ప్రణాళికాబద్ధంగా త్వరితగతిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో, స్వర్ణ చంద్రగిరి అభివృద్ధి అంశంపై తిరుపతి ఆర్డీవో రామ్మోహన్, స్వర్ణ చంద్రగిరి ప్రత్యేక అధికారి మరియు జిల్లా పంచాయతీ అధికారి శ్రీమతి సుశీల దేవి మరియు ఇతర శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

# జువ్వలదిన్నె అభివృద్ధిపై వైసీపీ నీచ రాజకీయం : ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 13: నెల్లూరు జిల్లా జువ్వలదిన్నె అభివృద్ధిపై వైసీపీ నేతలు నీచ రాజకీయాలు చేస్తున్నారని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మండి పడ్డారు. జువ్వలదిన్నెలో అటానమస్ మారిటైమ్ షిప్ యార్డ్, సిస్టమ్స్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుతో దేశంలోనే తొలి అటానమస్ మారిటైమ్ షిప్ యార్డ్‌గా అభివృద్ధి చెందబోతుందని తెలిపారు. రూ.45 కోట్ల పెట్టుబడితో వెయ్యి మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, దేశీయ రక్షణ మరియు సముద్ర సాంకేతిక రంగాలకు ఈ ప్రాజెక్ట్ తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా షిప్ బిల్డింగ్, అటానమస్ సిస్టమ్స్, మెరైన్ ఇంజనీరింగ్, పరిశోధన రంగాల్లో యువతకు విస్తృత అవకాశాలు లభిస్తాయని, ఏపీని మారిటైమ్ రోబోటిక్స్ మరియు అటానమస్ షిప్ బిల్డింగ్ హబ్‌గా నిలబెడుతుందని వివరించారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ అభివృద్ధిపై మాట్లాడుతూ, రూ.288.80 కోట్ల వ్యయంతో ఆధునిక సౌకర్యాలతో హార్బర్ నిర్మాణం జరుగుతోందని చెప్పారు. ల్యాండింగ్ ప్లాట్‌ఫామ్లు, వేలం హాళ్లు, వలల మరమ్మత్తు యార్డులు, అంతర్గత రహదారులు, విద్యుత్, తాగునీటి సదుపాయాలతో మత్స్యకారులకు అన్ని విధాలుగా ఉపయోగపడేలా రూపుదిద్దుకుంటోందన్నారు. ఈ హార్బర్ ద్వారా 25 వేల మత్స్యకార కుటుంబాల జీవనోపాధి మెరుగుపడటంతో పాటు, సంవత్సరానికి సుమారు 41 వేల టన్నుల చేపల దిగుబడి సాధ్యమవుతుందని తెలిపారు. అలాగే 1,250 మెకనైజ్డ్, మోటరైజ్డ్ పడవలకు సురక్షిత నిల్వ సదుపాయం కల్పిస్తున్నామని చెప్పారు. అభివృద్ధి పనులను అడ్డుకోవడమే లక్ష్యంగా వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారని, రాష్ట్రానికి మేలు చేసే ప్రతి ప్రాజెక్ట్‌ను రాజకీయాల కోసం అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఐదేళ్లలో ఒక హార్బర్ కూడా పూర్తి చేయలేదని విమర్శించారు. గతంలో కియా, అమరరాజా, లులూ వంటి సంస్థలను రాష్ట్రం నుంచి తరిమేసిన వైసీపీ ప్రభుత్వం పెట్టుబడులను దూరం చేసిందని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గూగుల్, అర్సెలర్ మిట్టల్ వంటి ప్రపంచ స్థాయి సంస్థలు ఏపీకి వస్తున్నాయని తెలిపారు. జువ్వలదిన్నె హార్బర్, రామాయపట్నం పోర్టు అభివృద్ధికి అడ్డంకిగా నిలిచింది వైసీపీ పాలననే అని ఆరోపించారు. 2008లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన జీఓల వల్ల తీరప్రాంత అభివృద్ధి ఆగిపోయిందని, 2014లో చంద్రబాబు నాయుడు ఆ జీఓలను రద్దు చేయడంతోనే హార్బర్, పోర్టుల నిర్మాణానికి మార్గం సుగమమైందన్నారు. బ్లూ రివల్యూషన్‌లో భాగంగా కేంద్రం రూ.138 కోట్లు, రాష్ట్రం రూ.150 కోట్లు మంజూరు చేసి మొత్తం రూ.288 కోట్లు జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ కోసం కేటాయించినట్లు గుర్తు చేశారు. ఈ ప్రాజెక్ట్ సాధనలో టీడీపీ ప్రభుత్వం, కేంద్ర నాయకులు, ముఖ్యంగా ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు కీలక పాత్ర పోషించారని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం కేవలం టెండర్లు పిలిచి కాంట్రాక్టర్లకు అప్పగించడం తప్ప పనులు పూర్తి చేయలేదని, పెండింగ్



పనులను త్వరితగతిన పూర్తి చేసి హార్బర్‌ను మత్స్యకారులకు అందించడం తమ బాధ్యత అని స్పష్టం చేశారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను ప్రైవేటుపరం చేస్తారన్న ప్రచారం పూర్తిగా అసత్యమని ఖండించారు. మత్స్యకారుల ప్రయోజనాల విషయంలో ఎలాంటి రాజీ ఉండదని హామీ ఇచ్చారు. జగన్మోహన్ రెడ్డి జువ్వలదిన్నె పర్యటనపై ప్రశ్నించిన ఎమ్మెల్యే ఏలూరి, రాష్ట్రానికి ఉపయోగపడే ప్రాజెక్ట్ ఒక్కటీ సాధించని ఆయనకు ఇక్కడికి రావడానికి నైతిక హక్కు లేదని విమర్శించారు. ముందుగా గతంలో తీసుకున్న నిర్ణయాలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మొత్తానికి, జువ్వలదిన్నెను అభివృద్ధి పథంలో నిలబెట్టి మత్స్యకారుల జీవితాల్లో మార్పు తీసుకురావడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు స్పష్టం చేశారు.

# ఏప్రిల్ 16 నుండి 'స్వయం గణన' సదుపాయం.. నగర కమిషనర్ కె.మయూర్ అశోక్

గుంటూరు, పెన్ పవర్, ఏప్రిల్,13, జనాభా గణనలో భాగంగా ప్రజలకు తమ వివరాలను తామే నమోదు చేసుకునే స్వయం గణన సదుపాయం అందుబాటులో ఉన్నట్లు గుంటూరు నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఏప్రిల్ 16 నుండి 30వ తేదీ వరకు ప్రజలకు స్వయం గణన అందుబాటులో ఉంటుందని, ఈ విధానం ద్వారా సమర్పించిన వివరాలను సంబంధిత ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో పక్కాగా ధృవీకరిస్తారని తెలిపారు. అలాగే వెబ్సైటు ద్వారా కూడా ఆన్ లైన్ లో స్వయం గణన చేసుకోవచ్చన్నారు. భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'జనగణన-2027' ప్రక్రియ రెండు దశల్లో జరుగుతుందని, మొదటి దశలో ఇండ్ల జాబితా మరియు గృహ గణన నిర్వహించి, ప్రతి ఇంటి వివరాలు, గృహ పరిస్థితులపై సమాచారం సేకరిస్తారని పేర్కొన్నారు. రెండో దశలో జనాభా గణన చేపట్టడం జరుగుతుందని, దేశంలోనే తొలిసారిగా ఈ ప్రక్రియను పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్యూమరేటర్లు తమ స్మార్ట్‌ఫోన్లలో ప్రత్యేక మొబైల్ యాప్‌లను ఉపయోగించి వివరాలను నమోదు చేస్తారన్నారు. మొదటి దశకు సంబంధించి నగరపాలక సంస్థ పరిధిలో అవసరమైన అన్ని ప్రాథమిక ఏర్పాట్లు పూర్తయ్యాయని ఈ నెల 15 నుండి రెండు దశలుగా శిక్షణ జరుగుతుందని తెలిపారు. నగరంలోని ఎన్యూమరేషన్ బ్లాకులకు అనుగుణంగా సిబ్బందిని నియమించామని తెలిపారు. శిక్షణలో ఫీల్డ్ లెవల్ డేటా సేకరణ, మొబైల్ యాప్ వినియోగం, పరిధుల గుర్తింపు మరియు డేటా భద్రత వంటి అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు. అలాగే జన గణనపై ప్రజలకు అవగాహన




కల్గించేందుకు వార్డ్ సచివాలయాల వారీగా కార్యక్రమాలు చేపట్టనున్నామన్నారు. ఈ జణ గణన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నగర ప్రజలందరూ సహకరించాలని, ముఖ్యంగా స్వయం గణన సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# జనసేన పార్టీ నాయకుల మర్యాదపూర్వక భేటీ





నరసరావుపేట పెన్ పవర్ ఏప్రిల్ 13: జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు నరసరావుపేట ఇంచార్జి సయ్యద్ జిల్లాని నివాసంలో సోమవారం తాడేపల్లిగూడెం శాసనసభ్యుడు బోలిశెట్టి శ్రీనివాసరావు, ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రాంతీయ రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, రాబోయే కార్యక్రమాలు మరియు ప్రజా సమస్యలపై నాయకులు పరస్పరం చర్చించుకున్నారు. జనసేన పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని వారు నిర్ణయించారు.

ఈ కార్యక్రమంలో (ఏపీ.ఆర్.డి.సి) డైరెక్టర్ వీరవల్లి వంశి, పార్టీ అధికార ప్రతినిధి షేక్ ఆద్రుఫ్, నారదాసు, మిరియాల సోము, తెడ్ల వెంకటేశ్వర్లు, షేక్ నాగుల్ మీరా, జడ నాని, విజయ్, హనుమంతరావు, పసుపులేటి పార్థసారధి, చుందుకూరి శ్రీనివాసరావు, సాయి చందు, జడా శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ యోగాతో ఆరోగ్యం మీ చేతుల్లో ప్రతి రోజూ ప్రతి ఇంటా ఒక గంట...జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ..





విజయవాడ, పెన్ పవర్, ఏప్రిల్,13, శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని సొంతం చేసుకునేందుకు వీలుకల్పించే యోగాను ఆధునిక సాంకేతికత సహాయంతో ఇంటి నుంచే ఆచరించేందుకు, ఆనందమయ జీవితాన్ని సొంతం చేసుకునేందుకు ఆన్‌లైన్ యోగా అద్భుత అవకాశమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. సోమవారం కలెక్టర్ లక్ష్మీశ.. స్థానిక ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానంలోని అమరావతి యోగా అండ్ ఏరోబిక్స్ అసోసియేషన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో అమరావతి యోగా యూట్యూబ్ ఛానల్ ప్రత్యక్ష ప్రసారాలను కలెక్టర్ లక్ష్మీశ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం ద్వారా ప్రజల్లో యోగాసాధనపై మంచి అవగాహన ఏర్పడిందని.. ఎంతో మంది యోగాచరణను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకున్నారన్నారు. ఫ్లోటింగ్ యోగాతో పాటు వివిధ కేటగిరీల్లో జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో ప్రపంచ రికార్డులు సొంతం చేసుకున్నామన్నారు. నగరంలోని బీఆర్‌టీఎస్ రోడ్డును యోగా స్ట్రీట్‌గా నామకరణం చేసి నెల రోజుల పాటు రోజుకో థీమ్‌తో అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములను చేసి ప్రజల్ని యోగా దిశగా ప్రోత్సహించినట్లు వివరించారు. అన్నదాతలు, పోలీసులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పారిశ్రామికవేత్తలు, ఎన్‌జీవోలు, ఉద్యోగ సంఘాలు, పారిశుద్ధ్య కార్మికులు, వైద్యులు, అంగన్వాడీ కార్యకర్తలు... ఇలా అన్ని వర్గాలకూ యోగాంధ్రలో భాగస్వామ్యం కల్పించినట్లు తెలిపారు.

ఆన్‌లైన్ యోగా మంచిదేగా..

వ్యక్తిగతంగా యోగా సాధన కోసం హాజరుకాలేని వారం కోసం అమరావతి యోగా యూట్యూబ్ ఛానల్‌లో ప్రత్యక్ష ప్రసారం దోహదం చేస్తుందన్నారు. ప్రపంచంలో ఎక్కడ ఉన్నా ఈ ఆన్‌లైన్ యోగా తరగతుల ఆధారంగా యోగాసనాలు ఆచరించవచ్చని.. తద్వారా ఆరోగ్యకర ఆనందమయ జీవితాన్ని సొంతం చేసుకోవచ్చని పేర్కొన్నారు. మన వారసత్వ సంపద అయిన యోగా ఆచరణ ద్వారా ఎప్పటికప్పుడు కొత్త చైతన్యంతో జీవితంలో ముందడుగు వేయొచ్చన్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే యోగాను ఆచరించడం ద్వారా జీవితాంతం ఉత్సాహంగా ఉంటూ లక్ష్యాల సాధన దిశగా పయనిస్తూ విజయాలు సొంతం చేసుకోవచ్చని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో అమరావతి యోగా అసోసియేషన్ ప్రెసిడెంట్ డి.వి.నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ టి.హరికృష్ణ, డి.కాశీవిశ్వనాథ్, ట్రెజరర్ ఎ.లావణ్య కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.ప్రశాంత్ కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎ.ఎల్లారావు, ఎం.ఈశ్వరరావు, మహిపాల్, యోగా కోచ్ అంకాల సత్యనారాయణ పాల్గొన్నారు...

# అగ్నిమాపక సిబ్బంది అవినీతిపై విచారణ చేయాలి : (ఎమ్ఐఎమ్) మస్తాన్ వలి

నరసరావుపేట పెన్ పవర్ ఏప్రిల్ 13: ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న జిల్లా అగ్నిమాపక సిబ్బంది అవినీతిపై విచారణ చేపట్టాలని (ఎమ్ఐఎమ్) పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి,(ఎమ్.ఎహ్.పి.ఎస్) రాష్ట్ర కార్యదర్శి మస్తాన్ వలి సోమవారం విలేకరుల సమావేశంలో అన్నారు. ఫైర్ సేఫ్టీ తనిఖీల్లో లంచాలకు అలవాటుపడిన అధికారులపై రీజనల్ ఫైర్ అధికారి (ఆర్ఎఫ్ఓ) విచారణ జరపాలని, అవినీతిపరులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మస్తాన్ వలి మాట్లాడుతూ కల్యాణమండపాలు, ఫంక్షన్ హాళ్లు, లాడ్జీలు, కమర్షియల్ కాంప్లెక్స్‌లో ఫైర్ సేఫ్టీ పనులు ఉన్నాయో లేదో, ఫైర్ ఎన్‌ఓసీలు ఉన్నాయో లేవో తనిఖీ చేసి, భద్రత లేని సంస్థలకు నోటీసులు జారీ చేయాల్సిన బాధ్యత జిల్లా అగ్నిమాపక సిబ్బందిపై ఉందని అన్నారు. కానీ వాస్తవంలో వారు లంచాలకు అలవాటుపడి ప్రజల భద్రతను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఏదయినా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు? ఫైర్ సేఫ్టీ లేకుండా అగ్ని ప్రమాదం జరిగితే జిల్లా ఫైర్ అధికారి (డీఎఫ్ఓ) బాధ్యత వహిస్తారా అని మస్తాన్ వలి ప్రశ్నించారు. తనిఖీలు చేయాల్సిన




డీఎఫ్ఓ తమ బాధ్యతను ఎంతవరకు నెరవేరుస్తున్నారో ఆర్ఎఫ్ఓ విచారణ జరిపి ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. ప్రజల భద్రత కోసం సంబంధిత అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక

## అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలి పల్నాడు జిల్లా జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా





నరసరావుపేట పెన్ పవర్ ఏప్రిల్ 13: కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 128అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. జిల్లా అధికారులు అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, ఆయా శాఖల పరిధిలో పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ పై ఆడిట్ నిర్వహించాలన్నారు. అర్జీదారులతో మాట్లాడాలని, పెండింగ్ ఆడిట్ పూర్తి చేయాలన్నారు. జిల్లా అధికారులు వారి పరిధిలో ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ ఆమరణ నిరాహారదీక్షకు సంపూర్ణ మద్దతు-శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వినోదుల నరసింహ రావు..

గుంటూరు పెన్ పవర్, ఏప్రిల్, 13: గుంటూరు లో శివసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వినోదుల నరసింహరావు మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గాల రాజ్యాధికారం, సామాజిక న్యాయమే లక్ష్యంగా ,బీసీల న్యాయమైన హక్కుల సాధన కోసం బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ ఆమరణ నిరాహార దీక్షకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వినోదుల నరసింహ రావు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సాక్షిగా, మంగళగిరిలోని పూలే-మండల్ భవన్ వేదికగా "బీసీ ధర్మ దీక్ష" పేరుతో రామచంద్రయాదవ్ తన నిరసనను ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి, తమ ఐదు ప్రధాన డిమాండ్లను నెరవేర్చే వరకు ఈ దీక్ష ఆగదని రామచంద్ర యాదవ్ స్పష్టం చేశారని ఆయన తెలియజేశారు. బీసీ వర్గాల అభ్యున్నతి కోసం రామచంద్ర యాదవ్ చేస్తున్న పోరాటం అభినందనీయమని పేర్కొన్నారు. బీసీలందరి ఐక్యతతోనే రాజ్యాధికారంసాధ్యమవుతుందనిఅప్పుడే సమ న్యాయం జరుగుతుందని శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వినోదుల నరసింహరావు వ్యాఖ్యానించారు. అలాగే ఈ ఉద్యమానికి అన్ని విధాలా సహాయ సహకారాలు శివసేన పార్టీ తరుపున అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. సామాజిక న్యాయం



కోసం ధర్మదీక్ష చేస్తున్న భారతీయ చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్‌కు విజయం సాధించి రాజ్యాధికారం సాకారం చేయాలనీ ఆకాంక్షని వెలిబుచ్చారు.


# పెద్ద పండగలా కొండపల్లి బొమ్మల మేళా..ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.

విజయవాడ, పెన్ పవర్, ఏప్రిల్,13, ఎన్‌టీఆర్ జిల్లా సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచే కొండపల్లి బొమ్మల మేళా ఈ నెల 18 నుంచి మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఈ మేళాను ప్రతి సంవత్సరం నిర్వహించేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని ఆయన వెల్లడించారు. కలెక్టర్ లక్ష్మీశ సోమవారం కొండపల్లి బొమ్మల ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌లో కొండపల్లి బొమ్మల మేళాపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండపల్లి బొమ్మలు రాష్ట్రానికి మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన సంప్రదాయ కళలలో ఒకటని.. ప్రపంచ వారసత్వ దినోత్సవం అయిన ఈ నెల 18వ తేదీ నుంచి మూడు రోజుల పాటు కొండపల్లి బొమ్మల మేళాను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మన కొండపల్లి బొమ్మను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు, మన భావితరాలకు హస్తకళా వైభవాన్ని విలువైన బహుమతిగా అందించేందుకు ఈ ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. స్థానిక కళాకారులకు ఈ మేళా ద్వారా అన్ని విధాలా చేయూత లభిస్తుందని పేర్కొన్నారు. మేళా సందర్భంగా వివిధ రకాల కొండపల్లి బొమ్మల ప్రదర్శనలు, అమ్మకాలు, కళాకారులతో ప్రత్యక్ష పరస్పర చర్యలు, మేధోమేధన చర్చలు వంటివి ఉంటాయన్నారు. బ్రాండింగ్, కొత్త డిజైన్లు, ఆన్‌లైన్ మార్కెటింగ్ వంటి వాటిపైనా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేళా మన సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచి, సంస్కృతి పరిరక్షణలో ఒక మైలురాయిగా నిలుస్తుందని.. ఈ మూడు రోజులు కొండపల్లి ప్రజలు సరికొత్త ఉత్సాహంతో పండగ వాతావరణంతో కార్యక్రమాల్లో భాగస్వాములై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇంటింటా కొండపల్లి బొమ్మల పండగను జరుపుకోవాలని కోరారు. వారసత్వ సంస్కృతి, ఆధునిక జెన్ జెడ్, పండగలు, సుస్థిర అభివృద్ధి తదితర అంశాలపై మార్చి 8న కొండపల్లి బొమ్మల పోటీ నిర్వహించడం జరిగిందని..




ఇందులోని విజేతలకు కొండపల్లి బొమ్మల మేళా కార్యక్రమం సందర్భంగా రూ. లక్ష విలువైన బహుమతులు, సర్టిఫికెట్లు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం.. కొండపల్లి ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ సొసైటీ భాగస్వామ్యంతో ఈ మేళాను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. సమావేశంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి ఎ.శిల్ప, కొండపల్లి మున్సిపల్ ఛైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, ఆర్‌టీఐహెచ్ విజయవాడ సీఈవో జి.కృష్ణన్, జిల్లా అటవీ శాఖ అధికారి సతీష్, వివిధ శాఖల అధికారులు, కొండపల్లి ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ సొసైటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చెప్పడమే కాదు చేసి చూపిస్తున్న తాసిల్దార్ శ్రీదేవి





పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 13: చెప్పడమే కాదు చేసి చూపిస్తున్న తాసిల్దార్ శ్రీదేవి. అధికారులు మొక్కలు నాటండి పర్యావరణాన్ని రక్షించండి అని ఊక దంపుడు ఉపన్యాసాలు ఇస్తారే గాని తాము మాత్రం ఆచరించరు. మొక్కలు నాటిన వాటిని సంరక్షించడం వదిలేస్తారు. కానీ తాసిల్దార్ శ్రీదేవి తమ కార్యాలయం కు వచ్చేవారికి మొదటగా మొక్కల తోనే స్వాగతం పలికే విధంగా కుండీలతో మొక్కలు ఏర్పాటు చేశారు అంతేగాక కార్యాలయం లో కూడా టేబుల్ మీద కూడా మొక్కల ఏర్పాటు చేశారు. ప్రతిరోజు వాటికి నీరు పోస్తూ సంరక్షిస్తున్నారు. సన్ సైడ్ లకు కూడా తాళ్ల ఆధారంతో కుండీలు ఏర్పాటు చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చేవారినీ ఈ మొక్కలు విశేషంగా ఆకర్షిస్తున్నాయి

# బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ రాధా మాధవి ఆధ్వర్యంలో నారీ శక్తి వందన్ అధినియం..





గుంటూరు,పెన్ పవర్, ఏప్రిల్,13, గుంటూరు కొత్తపేటలోని అహల్య నర్సింగ్ హోమ్ నందు బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ రాధా మాధవి ఆధ్వర్యంలో 'నారీ శక్తి వందన్ అధినియం' పై నిర్వహించిన విలేకరుల సమావేశమునకు ముఖ్యఅతిదులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యురాలు గల్లా మాధవి మాజీమంత్రి బిజెపి నాయకురాలు శనక్కాయల అరుణ జనసేన నాయకురాలు పాకనాటి రమాదేవి కూటమి నేతలు పాల్గొని మాట్లాడారు బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడం ఒక చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. మహిళలకు రాజకీయాల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించడం కోసం ఈ బిల్లు కీలకమని అన్నారు. పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ పార్లమెంట్‌లో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించే బిల్లు మహిళల రాజకీయ సాధికారతకు మార్గదర్శకమని అన్నారు. అన్ని రంగాల్లో మహిళలు ముందుకు సాగుతున్న నేపథ్యంలో రాజకీయాల్లో కూడా వారు ముందంజలో ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. మహిళా సాధికారత విషయంలో నందమూరి తారక రామారావు చేసిన సంస్కరణలను సమావేశంలో గుర్తు చేశారు. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు, ఆస్తిలో సమాన హక్కులు, మహిళా విద్యాభివృద్ధి, డ్వాక్రా సంఘాల ఏర్పాటు వంటి పథకాల ద్వారా మహిళల ఆర్థిక, సామాజిక స్థాయిని పెంచినట్లు పేర్కొన్నారు. అలాగే నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి కూడా మహిళల అభివృద్ధి కోసం తీసుకుంటున్న చర్యలకు కృతజ్ఞతలు తెలిపారు. మహిళలు కుటుంబాన్ని నడిపినట్లే రాష్ట్రాన్ని కూడా సమర్థంగా నడపగలరని, ఈ విషయాన్ని సమాజం గుర్తించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. మాజీమంత్రి శనక్కాయాల అరుణ మాట్లాడుతూ, మహిళల కోసం ఈ బిల్లు ప్రవేశపెట్టడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గతంలో మహిళలను ఇంటి పరిమితుల్లోనే ఉంచిన పరిస్థితులు ఉండేవని విమర్శించారు. 1994 సమయంలో సుష్మా స్వరాజ్ వంటి నాయకులు ఉన్నప్పటికీ పార్లమెంట్‌లో మహిళల శాతం చాలా తక్కువగా ఉండేదని గుర్తుచేశారు. అలాగే పవన్ కళ్యాణ్ మహిళలకు 'వీర మహిళలు' అనే గౌరవాన్ని ఇచ్చారని తెలిపారు. మహిళామోర్చా జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ రాధా మాధవి మాట్లాడుతూ, మహిళలకు సంబంధించిన అంశాల్లో రాజకీయ పార్టీలకు అతీతంగా అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మహిళల అభివృద్ధి కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. లక్‌పతి దీదీ, సుకన్య సమృద్ధి యోజన వంటి పథకాల ద్వారా మహిళల ఆర్థిక స్థితి బలోపేతం అవుతోందన్నారు. అదేవిధంగా నిర్మలా సీతారామన్ ను ఆర్థిక మంత్రిగా నియమించడం ద్వారా మహిళల నాయకత్వానికి ప్రాధాన్యత ఇచ్చినట్లు పేర్కొన్నారు. మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించే బిల్లును పార్లమెంట్‌లో ప్రత్యేక సమావేశంలో చర్చకు తీసుకువచ్చారని వివరించారు.

జనసేన సీనియర్ నాయకురాలుపాకనాటి రమాదేవి మాట్లాడుతూ, దేశ జనాభాలో సగం మహిళలే ఉన్నప్పటికీ రాజకీయాల్లో వారి ప్రాతినిధ్యం ఇంకా తక్కువగా ఉండటం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, మహిళా ప్రతినిధులు పాల్గొని మహిళా సాధికారత, రాజకీయాల్లో వారి భాగస్వామ్యం వంటి అంశాలపై అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో జనసేన నాయకురాలు మిర్చి యార్డ్ వైస్ చైర్మన్ బిట్రగుంట మల్లికా, మాజీ కార్పొరేటర్ శ్రీవల్లి మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి చాగంటి హరిపావని, జిల్లా ఉపాధ్యక్షులు మంత్రి సుగుణ, కత్తి మేరీ సరోజిని, కోలా రేణుకాదేవి, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్సులు కతారి పద్మజ, ఉపాధ్యక్షురాలు పెల్లిబోయిన స్వాతి, కార్యదర్సులు షేక్ ఫర్వానా, కొప్పరాజు రమాదేవి, రాధికా జిల్లా కార్యవర్గ సభ్యులు నీలా రేఖ, రాణి, సోషల్ మీడియా కన్వీనర్ పోలిశెట్టి వెంకటలక్ష్మి, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైవి సుబ్బారావు, ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యదర్శి చరక కుమార్ గౌడ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కంతేటి బ్రహ్మయ్య జిల్లా ప్రధాన కార్యదర్సులు బజరంగ్ రామకృష్ణ, దేసు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రావూరి లక్ష్మీనారాయణ శాస్త్రి, కార్యదర్సులు సురేష్ జైన్, క్రిష్టిపాటి నారాయణరెడ్డి, దానబోయిన శివయ్య, మార్తా నరేంద్ర, కోశాధికారి ఆమతి వెంకటరమణ, మోర్చ అధ్యక్షులు తుంగా యశ్వంత్, ధారా అంబేద్కర్, షేక్ సాంబశివరావు నాయకులు అనుమోలు ఏడుకొండల గౌడ్, రాజేష్ నాయుడు అప్పిశెట్టి రంగారావు, గట్టుపల్లి అబ్రహం, పురుషోత్తం, జితేంద్ర గుప్తా, ప్రవీణ్, మండల అధ్యక్షులు రావుల రాజశేఖర్, నరేష్, మొవ్వ సురేష్ తదితరులు పాల్గొన్నారు

# గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్షలను సద్వినియోగం చేసుకోండి..ఎమ్మెల్యే నసీర్..





గుంటూరు, పెన్ పవర్,ఏప్రిల్,13, ప్రతి నిత్యం కుటుంబం కోసం కష్టపడే మహిళలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని, ఉచిత గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. పి ఐ ఎన్ సి సి సంస్థ ఆధ్వర్యంలో గర్భాలయ ముఖ ద్వార క్యాన్సర్ ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో సోమవారం ఎమ్మెల్యే నసీర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని పి ఐ ఎన్ సి సి సంస్థ జీజీహెచ్ నాట్కో విభాగంలో ఈ నెల 12వ తేదీ నుంచి 16వ తేదీ వరకు ఉచిత గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ పరీక్షలను నిర్వహించ తలపెట్టిందని తెలిపారు. జీజీహెచ్ లోని నాట్కో సెంటర్ లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో 30 నుంచి 65 సంవత్సరాల మహిళలు గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను ఉచితంగా చేయించుకోవచ్చని చెప్పారు. క్యాన్సర్ వ్యాధి వచ్చే వరకు మనకు తెలియదని, ఒక వేళ నిర్ధారణ అయితే లక్షల రూపాయలు వైద్యానికి వెచ్చించాల్సి వస్తుందని అన్నారు. ప్రస్తుతం ఈ క్యాంపు ద్వారా ఉచితంగా గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు అందిస్తున్నారని తెలిపారు. గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ గురించి ఆశ కార్యకర్తలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆశ కార్యకర్తల ద్వారా ప్రతి ఇంటిలో మహిళలను చైతన్యం చేయనున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం 14 సంవత్సరాల బాలికలకు క్యాన్సర్ రాకుండా ముందుగానే వ్యాక్సిన్ అందిస్తోందని తెలిపారు. మహిళల ఆరోగ్య రక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. జీజీహెచ్ లో ఏర్పాటు చేసిన గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ పరీక్షలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గుంటూరు ప్రభుత్వాస్పత్రి రూపురేఖలు మార్చేశారని తెలిపారు. పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించేలా అన్ని విభాగాలను పటిష్టం చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో నాట్కో విభాగం సూపరింటెండెంట్ అశోక్, డీఎంహెచ్‌వో విజయలక్ష్మి, వైద్యులు సుభద్ర, హరిత, కూటమి నాయకులు పోతురాజు సమత, తదితరులు పాల్గొన్నారు.

# రేపల్లెలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ

## స్వయంగా తమ సమస్యలు విన్నవించుకున్న 59 మంది అర్జీదారులు

పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 13: సోమవారం రేపల్లె పట్టణ పోలీస్ స్టేషన్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రేపల్లె పరిసర ప్రాంతాల నుండి వచ్చిన 28 మంది అర్జీదారులు తమ సమస్యలను జిల్లా ఎస్పీ కి స్వయంగా విన్నవించుకున్నారు. వారి సమస్యలను క్షుణ్ణంగా విని, అర్జీలను పరిశీలించిన ఎస్పీ చట్ట పరిధిలో విచారించి నిర్ణీత గడువులోగా పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 31 మంది అర్జీదారులు తమ సమస్యలను విన్నవించుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ప్రజలకు మరింత చేరువగా చేసేందుకు ప్రతివారం జిల్లాలోని ఒక్కొక్క నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆ నియోజకవర్గ ప్రజల చట్టపరమైన సమస్యలు పరిష్కరించేందుకు ఈ విధానాన్ని ఎంచుకున్నామని చెప్పారు. ఆ నియోజకవర్గంలో ఉన్న వృద్ధులు, వికలాంగులు, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. దీనితో పాటు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో కూడా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజలు ఇచ్చే అర్జీలను చట్ట పరిధిలో విచారించి నిర్ణీత గడువులోగా పరిష్కరించడం జరుగుతుందని పేర్కొన్నారు. కుటుంబ సమస్యలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీలు, ఇతర పలు సమస్యలపై రేపల్లె పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో 28 మంది, జిల్లా పోలీస్



ప్రధాన కార్యాలయంలో 31 మంది అర్జీలు అందజేశారని తెలిపారు. వీటిని నిర్ణీత గడువులోగా పరిష్కరించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో రేపల్లె డిఎస్పీ ఏ. శ్రీనివాసరావు, సిసిఎస్ డిఎస్పీ పి. జగదీష్ నాయక్, పిజిఆర్ఎస్ సెల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు తదితర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీశైలం నీటిని విడుదల చేయండి : సిపిఐ



అమరావతి: పెన్ పవర్, ఏప్రిల్, 13: కర్నూలు జిల్లాలో ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు శ్రీశైలం ప్రాజెక్టు నుంచి తక్షణమే నీటిని విడుదల చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య కోరారు. ఈ మేరకు జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఆ శాఖ అధికారులకు సోమవారం లేఖ రాశారు. కర్నూలు జిల్లా పరిధిలో ప్రస్తుతం తీవ్ర నీటి ఎద్దడి నెలకొని, సాగులో ఉన్న 3,300 ఎకరాల్లో పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం శ్రీశైలం జలాశయంలో నీటి మట్టం 821.3 అడుగులు ఉందన్నారు. నిబంధనల ప్రకారం 811 అడుగుల వరకు నీటిని వినియోగించుకునే అవకాశం ఉన్నప్పటికీ, దిగువ స్థాయి కాలువలకు నీటి విడుదల నిలిపివేయడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సుమారు 1,500 ఎకరాల్లో వరి, 800 ఎకరాల్లో మినుము, 1000 ఎకరాల్లో నువ్వుల పంట తేమ లేక ఎండిపోతుందన్నారు. ప్రస్తుతం జలాశయంలో ఉన్న నీటి నిల్వలను పరిగణనలోకి తీసుకుని, కేవలం వారం రోజుల పాటు నీటిని విడుదల చేసినా ఈ పంటలను రక్షించవచ్చని సూచించారు.

# మత సామరస్యాన్ని కాపాడుదాం

ఆదోని : పెన్ పవర్, ఏప్రిల్, 13: సాటి మనిషి పట్ల సోదర భావం కలిగి మత సామరస్యాన్ని కాపాడే దిశగా ప్రతి ఒక్కరు వ్యవహరించాలని తెలిపారు. సోమవారం ఆదోని పట్టణంలోని S.K.V ఫంక్షన్ హాల్‌లో హజ్ యాత్రికులను పూలమాల శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఉమాపతి నాయుడు మాట్లాడారు ముస్లిం మైనార్టీల సంక్షేమం సీఎం చంద్రబాబు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. అంతకుముందు తెలుగుదేశం పార్టీ నాయకులు డి. ఆరిఫ్ బాషా ఆహ్వానం మేరకు, హజ్ యాత్రకు వెళ్తున్న హాజీలకు విందు లో పాల్గొన్నారు ఏర్పాటు హజ్ కు వెళ్లేవారు క్షేమంగా యాత్ర పూర్తిచేసి తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఆదోని నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి, ప్రజల సుఖసంతోషాల కోసం దువా చేయాలని కోరారు. అదేవిధంగా యాత్రికులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అల్తాఫ్ హుస్సేన్, జాఫర్ సాధిక్, అసిఫ్ బాషా, మన్సూర్ వున్నారు.



# హనుమాపురంలో పడకేసిన పారిశుధ్యం

పెద్దకడబూరు (కర్నూలు) : పెన్ పవర్, ఏప్రిల్, 13: పెద్దకడబూరు మండల పరిధిలోని, హనుమాపురం గ్రామంలో, డ్రైనేజీ లో నిండి దుర్వాసన వెదజల్లుతుంది. దీంతో డ్రైనేజీలో పూడిక తీయించి సుమారు 6 నెలలు అవుతుందని గ్రామస్తులు అంటున్నారు. బయటికి వెళ్లాలంటే కాలనీవాసులు ముక్కు మూసుకొని రోడ్లపై వెళ్తున్నారు. రాత్రి సమయంలో దోమల బెడద తీవ్రంగా ఉంది అని, దీనితో పిల్లలకు పెద్దలకు జ్వరాలు, వాంతులు, విరోచనాలు, అయితే ఎవరు బాధ్యత తీసుకుంటారని. అలా జరగకముందే అధికారులు ముందు జాగ్రత్తగా చర్యలు చేపడితే గ్రామంలో ఏ ఇబ్బంది రాదని చెప్పారు. ఇందుకు వెంటనే అధికారులు స్పందించి డ్రైనేజీలో పూడిక తీయించి. శానిటేషన్, చేయించాలని, గ్రామస్తులు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమాన్ని వెంటనే హనుమపురం గ్రామా స్పెషల్ అధికారిణి. ఏవో సుచరిత,కు విజ్ఞప్తి చేశారు.

# చోడవరం.. తమ్ముళ్ల గరం - గరం రీజన్ ఇదే.. !




**హైదరాబాద్ పెన్ పవర్:** ఉమ్మడి విశాఖపట్నం (ప్రస్తుతం అనకాపల్లి) లోని చోడవరం నియోజకవర్గం టిడిపిలో టికెట్ పోరు తీవ్రంగా సాగుతోంది. వచ్చే ఎన్నికల నాటికి ఈ టికెట్టు దక్కించుకునేందుకు ఇద్దరు బలమైన నాయకుల మధ్య ఆధిపత్యం, అధికారం కూడా బలమైన ప్రభావం చూపిస్తుంది. గత ఎన్నికల్లో సీనియర్ నాయకుడు గతంలో రెండుసార్లు విజయం సాధించిన కె ఎస్ ఎన్ ఎస్ ఎన్ రాజుకు పార్టీ అధిష్టానం టికెట్ ఇచ్చింది. వాస్తవానికి అప్పటివరకు ఆయన రేసులో లేరు. అంతేకాదు ఆయన రాజకీయంగా కూడా ఇక తప్పుకుంటారు అన్న చర్చ నడిచింది.కానీ అనూహ్యంగా 2024 ఎన్నికల్లో రాజుకు టికెట్ ఇస్తూ చంద్రబాబు సంచలన నిర్ణయం తీసుకున్నారు. దీనికి ముందు పార్టీలో యాక్టివ్ గా పని చేసిన తాతయ్య బాబు ఈ టికెట్ కోసం పట్టుబట్టారు. తనకే వస్తుందని కూడా ప్రచారం చేసుకున్నారు. అప్పటికే ఆయన దాదాపు 5 నుంచి 10 లక్షల రూపాయల దాకా ఖర్చు చేసి ప్రచారానికి అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. కానీ చివరి నిమిషంలో పార్టీ అధిష్టానం పక్కనపెట్టి రాజుకు అవకాశం కల్పించింది. దీంతో తీవ్ర నిరాశకు గురైన తాతయ్య బాబు పార్టీ అధిష్టానం దగ్గర పంచాయతీ పెట్టారు.దీంతో ఆయనకు జిల్లా పార్టీ అధ్యక్ష బాధ్యతలను అప్పగించారు. ప్రస్తుతం ఆయన అనకాపల్లి జిల్లా టిడిపి అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు. అయితే వచ్చే ఎన్నికల నాటికి టికెట్ తనకే దక్కుతుందని తాతయ్య బాబు ప్రచారం చేసుకుంటున్నారు. ఇదే ఇప్పుడు రాజకీయంగా ఇటు ఎమ్మెల్యేకి అటు పార్టీ అధ్యక్షుడిగా ఉన్న తాతయ్య బాబుకు మధ్య వివాదాన్ని చెలరేగేలా చేసింది. వచ్చే ఎన్నికల నాటికి తనకే టికెట్ దక్కుతుందని తాతయ్య బాబు భావిస్తున్నారు. కానీ రాజు మాత్రం ఈ టికెట్ నాదేనని చెబుతున్నారు.

ప్రస్తుతం ఈ పరిణామాలపై ఇరువర్గాల మధ్య పచ్చగడ్డి వేసినా భగ్గుమనేలాగా పరిస్థితి మారిపోయింది. ఎమ్మెల్యే చేపడుతున్న పనులను తాతయ్య బాబు వర్గం విమర్శిస్తుండగా తాతయ్య బాబు వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని ఎమ్మెల్యే ప్రచారం చేస్తున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఉండి ఆయన చేస్తున్నది ఏమి లేదని, పార్టీ పరంగా కార్యకర్తలు కూడా డైలమాలో ఉన్నారని ఎమ్మెల్యే ప్రచారం చేస్తున్నారు. ఇక తాతయ్య బాబు వర్గం మరో విధమైన ప్రచారాన్ని తెరమీదకు తెచ్చింది.వైసీపీలో ఉన్న నాయకులను ఎమ్మెల్యే తన వైపు తిప్పుకొని ప్రచారం చేస్తున్నారని.. పార్టీలో సంస్థగతంగా పనిచేసిన కార్యకర్తలు నాయకులను ఆయన దూరం పెట్టారని చెబుతున్నారు. దీని వల్ల పార్టీ బలహీనపడుతుందని ఆవర్గం చెబుతోంది. మొత్తంగా ఈ ఇద్దరు మధ్య ఉన్న టిక్కెట్ వ్యవహారం జిల్లాలో రాజకీయాలను బలహీనపరిచేలా చేస్తుంది అన్నది ప్రధాన విమర్శ. అంతేకాదు దీనిపై పార్టీ అధిష్టానానికి కూడా ఫిర్యాదులు అందాయి. ప్రస్తుతం తాతయ్య బాబు రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా వ్యవహరిస్తున్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ. వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# మార్పు కోరుతున్న.. నూజివీడు ఫస్ట్‌టైమ్.. !




**హైదరాబాద్ పెన్ పవర్:** నూజివీడు రాజకీయాలు ఆసక్తిగా మారాయి. గత ఎన్నికల్లో వైసిపి నుంచి పార్టీ మారి టిడిపిలోకి వచ్చిన కొలుసు పార్థసారథి ఈ నియోజకవర్గంలో విజయం సాధించారు. అయితే ఆయన మంత్రిగా కొనసాగుతున్నప్పటికీ రాజకీయంగా అనేక విమర్శలు వివాదాల్లో చిక్కుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో అభివృద్ధి మాట ఎలా ఉన్నప్పటికీ టిడిపి కార్యకర్తలను కలుపుకొని పోయే విషయంలోనూ కూటమి నాయకులతో వ్యవహరించే విషయంలోనూ ఆయన వెనుకబడ్డారు అన్నది స్పష్టంగా వినిపిస్తున్న మాట.

ఈ నేపథ్యంలో నూజివీడు నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల నాటికి అభ్యర్థిని మార్చాలన్న డిమాండ్ కూటమి పార్టీల మధ్య బలంగా వినిపిస్తోంది. నిజానికి ఎక్కడైనా ఎన్నికలకు ఒక సంవత్సరం ముందు అభ్యర్థిని మార్చాలన్న వాదన తెరమీదకు వస్తుంది. నాయకులు కూడా ఆ తరహా డిమాండ్ చేస్తూ ఉంటారు. కానీ ఇప్పుడు రెండున్నరేళ్లకు ముందే నూజివీడు నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల నాటికి అభ్యర్థిని మార్చాలి అన్న వాదన రావడం గమనార్హం.మరి దీనికి కారణాలు ఏమిటి అనేది మంత్రిగా వ్యవహరిస్తున్న కొలుసు పార్థసారథి ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. కూటమి నాయకులను కలుపుకుని పోకపోవడం ప్రధాన మైనస్ అని ఎక్కువ మంది చెబుతున్నారు. అదే సమయంలో టిడిపి కార్యకర్తలకు ఏమాత్రం విలువ లేకుండా పోయిందనేది కూడా స్థానికంగా వినిపిస్తున్న మాట. ఒకవైపు సీఎం చంద్రబాబు సహా మంత్రి నారా లోకేష్ పార్టీ కార్యకర్తలకు విలువ ఇవ్వాలని వారు పార్టీ కోసం ఎంతో కష్టపడి పనిచేశారు కాబట్టి వారికి ప్రాధాన్యం ఇవ్వాలని పదే పదే చెబుతున్నారు.అయినప్పటికీ కొలుసు పార్థసారథి మాత్రం స్థానికంగా ఉన్న నాయకులను పక్కనపెట్టి తనకంటూ ప్రత్యేక వర్గాన్ని ఏర్పాటు చేసుకోవడం ప్రత్యేకంగా గతంలో తనకోసం పనిచేసిన వైసిపి కార్యకర్తలు చేరదీయడం వంటివి ఇప్పుడు కూటమి కార్యకర్తలకు తీవ్ర నిరాశను కలిగిస్తోంది. వాస్తవానికి నూజివీడు నియోజకవర్గం లో వైసిపికి క్యాడర్ ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ఏమాత్రం కూటమి వెనుకబడినా కూడా వైసిపి పుంజుకునేందుకు అవకాశం ఏర్పడుతుంది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకోకపోతే కొలుసు పార్థసారథి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొక తప్పదని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ కారణంగానే వచ్చే ఎన్నికల నాటికి అసలు ఆయన సీటునే మార్చాలన్న డిమాండ్ రావడం విశేషం.

# కొత్త LPG కోసం అప్లై చేసినవారికి షాక్.. వస్తుందా?

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలో కొత్త గ్యాస్ కనెక్షన్ కోసం ఎదురుచూస్తున్న వారికి ఆయిల్ కంపెనీలు షాకిచ్చాయి. గృహ, వాణిజ్య అవసరాల కోసం ఇచ్చే కొత్త ఎల్పీజీ కనెక్షన్ల మంజూరును తాత్కాలికంగా నిలిపివేస్తూ నిర్ణయం తీసుకున్నాయి. ఆన్‌లైన్ దరఖాస్తులతో పాటు, గతంలో అందిన అప్లికేషన్లను కూడా పెండింగ్‌లో పెట్టడంతో సామాన్యులు ఆందోళన చెందుతున్నారు. అసలు గ్యాస్ సరఫరాలో ఎందుకు సమస్యలు వచ్చాయి? ఈ బ్రేక్ ఎన్నాళ్లు ఉంటుంది? అనే వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.

**కొత్త కనెక్షన్లకు బ్రేక్.. ఆన్‌లైన్ దరఖాస్తులు బంద్:**

సాధారణంగా గ్యాస్ కనెక్షన్ కావాలనుకునే వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే కొన్ని రోజుల్లోనే ఇంటికి సిలిండర్ వచ్చేది. కానీ ఇప్పుడు సీన్ మారింది. ఇరాన్-అమెరికా మధ్య జరుగుతున్న యుద్ధ మేఘాల వల్ల గ్యాస్ ఉత్పత్తి మరియు రవాణాపై తీవ్ర ప్రభావం పడింది. దీనివల్ల దేశవ్యాప్తంగా గ్యాస్ కొరత ఏర్పడటంతో ఆయిల్ కంపెనీలు కొత్త కనెక్షన్ల ప్రక్రియను పూర్తిగా నిలిపివేశాయి. ప్రస్తుతం ఉన్న వినియోగదారులకే గ్యాస్ అందించడం సవాలుగా మారడంతో, కొత్త వారికి ఇచ్చే మంజూరు పత్రాలను హోల్డ్‌లో పెట్టాయి.

**'మహాలక్ష్మి' పథకం దరఖాస్తుల పరిస్థితి ఏంటి?:**

తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'మహాలక్ష్మి' గ్యాస్ పథకంపై కూడా ఈ ప్రభావం గట్టిగానే పడింది. తక్కువ ధరకే గ్యాస్ సిలిండర్ అందించే ఈ పథకం కోసం వేల సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. అయితే, ఆయిల్ కంపెనీల నుంచి క్లియరెన్స్ రాకపోవడంతో ప్రభుత్వం కూడా కొత్త దరఖాస్తులను ప్రాసెస్ చేయలేకపోతోంది. ఇప్పటికే ఉన్న అప్లికేషన్లను సైతం ఆమోదించకుండా పక్కన పెట్టడంతో, పేద ప్రజలు సబ్సిడీ గ్యాస్ కోసం మరికొంత కాలం వేచి చూడక తప్పని పరిస్థితి నెలకొంది.

**అంతర్జాతీయ యుద్ధం.. స్థానిక గ్యాస్ కష్టాలు:**

మనం వాడుతున్న గ్యాస్‌లో ఎక్కువ భాగం విదేశాల నుంచే దిగుమతి అవుతుంది. ప్రస్తుతం ఇరాన్ మరియు అమెరికా మధ్య నెలకొన్న ఉద్రిక్తతల వల్ల సముద్ర మార్గాల్లో గ్యాస్ రవాణాకు ఆటంకాలు కలుగుతున్నాయి. సరఫరా గొలుసు దెబ్బతినడంతో గ్యాస్ నిల్వలు తగ్గిపోయాయి. అందుకే ఉన్న గ్యాస్‌ను పొదుపుగా వాడాలని, కొత్త వారికి ఇప్పుడే కనెక్షన్లు ఇవ్వలేమని అధికారులు చెబుతున్నారు. ఇది కేవలం గృహ వినియోగదారులకే కాదు, హోటళ్లు మరియు వాణిజ్య వ్యాపారులకు కూడా పెద్ద ఇబ్బందిగా మారింది.

**గ్యాస్ కష్టాల నుంచి గట్టెక్కేది ఎప్పుడు?:**

మొత్తానికి అంతర్జాతీయ పరిస్థితులు మన వంటగదిపై ప్రభావం చూపుతున్నాయి. కొత్త ఎల్పీజీ కనెక్షన్ కోసం ఆశగా ఎదురుచూస్తున్న వారికి ఈ వార్త నిజంగా చేదు నిజమే. యుద్ధ పరిస్థితులు సద్దుమణిగి, గ్యాస్ రవాణా సాధారణ స్థితికి వచ్చే వరకు ఈ ఆంక్షలు కొనసాగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇక అప్పటివరకు పాత దరఖాస్తుదారులకు కూడా గ్యాస్ అందుతుందా లేదా అన్నది సందేహమే. ఇక పరిస్థితులు మారే వరకు గ్యాస్ వినియోగంలో అందరూ జాగ్రత్తగా ఉండటం మంచిది. ప్రభుత్వం ఈ విషయంలో ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని ప్రజలు కోరుతున్నారు.

# 800 నిబంధనలు ఇక 100 లోపే - సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీలో పారిశ్రామిక ప్రగతిని పరుగులు పెట్టించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా అడుగులు వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, పరిశ్రమల ఏర్పాటులో ఉన్న అడ్డంకులను తొలగించేందుకు సిద్ధమైంది. బ్రిటీష్ కాలం నాటి కాలం చెల్లిన చట్టాలను రద్దు చేస్తామని, అవసరమైతే దీని కోసం ప్రత్యేక ఆర్డినెన్స్‌లు కూడా తీసుకువస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. సోమవారం సచివాలయంలో స్టీల్ సెక్రటరీ సందీప్ పౌండ్రిక్ నేతృత్వంలోని కేంద్ర బృందంతో సీఎం సమావేశమై, డి-రెగ్యులేషన్ ఫేజ్-2 అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

**800 నిబంధనలకు కత్తెర**

పరిశ్రమల ఏర్పాటులో జాప్యాన్ని తగ్గించేందుకు ప్రస్తుతం ఉన్న నిబంధనలను భారీగా తగ్గించాలని సీఎం చంద్రబాబు భావిస్తున్నారు. ప్రస్తుతం అమల్లో ఉన్న 800కు పైగా నిబంధనలను వంద లోపుకు తీసుకురావాలని, అలాగే అనుమతుల సంఖ్యను సింగిల్ డిజిట్‌కు పరిమితం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అధికారులు అనవసరంగా తిప్పకుండా థర్డ్ పార్టీ తనిఖీలకు ప్రాధాన్యం ఇవ్వాలని, ఒకసారి రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యాపారాలకు లైఫ్ టైం లైసెన్సింగ్ ఉండేలా వ్యవస్థను తీర్చిదిద్దాలని సూచించారు. ప్రజల భద్రత, పర్యావరణ పరిరక్షణ విషయంలో రాజీ పడకుండానే, వ్యాపారులకు సానుకూల వాతావరణం కల్పించాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

**మే 31 నాటికి ఫేజ్-2 పూర్తి**

రాష్ట్రంలో డి-రెగ్యులేషన్ ప్రక్రియ వేగంగా జరుగుతోందని ఈ సమీక్షలో వెల్లడైంది. డి-రెగ్యులేషన్ ఫేజ్-1లో భాగంగా ఇప్పటికే 7 శాఖల్లో 23 ప్రాధాన్య అంశాలను పూర్తి చేయగా, ఫేజ్-2లో మరో 28 అంశాలను నిర్దేశించుకున్నారు. మొత్తం 47 సిఫార్సుల్లో ఇప్పటివరకు 18 అమలు కాగా, మే 31 నాటికి పూర్తి లక్ష్యాన్ని చేరుకుంటామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ ప్రక్రియ పూర్తయితే పరిశ్రమల ఏర్పాటుకు పట్టే సమయం కనీసం 40 శాతం వరకు తగ్గుతుందని అంచనా వేస్తున్నారు. అలాగే అనుమతులకు సంబంధించిన మొత్తం ప్రక్రియను ఆన్‌లైన్ చేసి పారదర్శకతను పెంచాలని సీఎం ఆదేశించారు.

**ఒకే నోడల్ ఏజెన్సీ ద్వారా అనుమతులు**

పరిశ్రమల కోసం ప్రస్తుతం ఉన్న 82 రకాల అనుమతులను దశలవారీగా 57కు తగ్గించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఒకే శాఖలో ఉన్న వివిధ రకాల పర్మిషన్లను విలీనం చేయడం ద్వారా ఫైళ్ల కదలికను వేగవంతం చేయాలని సీఎం చంద్రబాబు నిర్దేశించారు. బిల్డింగ్ ప్లాన్ ఆమోదాలు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు వంటి ప్రక్రియలను మరింత సులభతరం చేయాలన్నారు. భూ వినియోగానికి సంబంధించిన క్లిష్టతను తగ్గించేందుకు ఇప్పటికే నాలా చట్టాన్ని రద్దు చేశామని, భవిష్యత్తులో డిమాండ్ ఆధారిత జోనింగ్ విధానాన్ని తీసుకురానున్నట్లు వెల్లడించారు. ఒకే నోడల్ ఏజెన్సీ ద్వారా అన్ని రకాల అనుమతులు లభించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.


**అఫిడవిట్ ఆధారంగా వ్యాపారాలకు పచ్చజెండా**

ముఖ్యంగా ఎంఎస్ఎంఈ రంగంలో పెట్టుబడిదారులను ప్రోత్సహించేందుకు అఫిడవిట్ ఆధారంగా వ్యాపారం ప్రారంభించే వినూత్న విధానాన్ని అమలు చేయాలని సీఎం నిర్ణయించారు. దీనివల్ల అనుమతుల కోసం వేచి చూడకుండా వెంటనే పనులు మొదలుపెట్టే అవకాశం కలుగుతుందని భావిస్తున్నారు. నేషనల్ బిల్డింగ్ కోడ్ స్థానంలో రాష్ట్ర అవసరాలకు తగ్గట్టుగా సరళమైన ఫైర్ సేఫ్టీ నిబంధనలను తీసుకురావాలని, విద్యుత్ కనెక్షన్లు కూడా త్వరితగతిన అందేలా చూడాలని ఆదేశించారు. మీ సేవా, సింగిల్ డెస్క్ పోర్టల్, వాట్సాప్ గవర్నెన్స్ వంటి డిజిటల్ వ్యవస్థల ద్వారా ప్రజలకు, వ్యాపారులకు సేవలను మరింత చేరువ చేయాలని వివరించారు.

**కేంద్రం కంటే ఏపీ ముందడుగు**

ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేస్తున్న సంస్కరణలను కేంద్ర బృందం ప్రత్యేకంగా అభినందించింది. డి-రెగ్యులేషన్ విషయంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన అంశాల కంటే ఏపీ ప్రభుత్వం మెరుగ్గా పనిచేస్తోందని స్టీల్ సెక్రటరీ సందీప్ పౌండ్రిక్ కొనియాడారు. జూన్ నెల నుండి ప్రారంభమయ్యే ఫేజ్-3లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టూల్స్ వినియోగానికి ప్రాధాన్యం ఇవ్వాలని ఈ సందర్భంగా సీఎం సూచించారు. ఇప్పటికే రాష్ట్రంలో డేటా లేక్, రియల్ టైం డేటా, సీఎఫ్ఎంఎస్ వంటి అధునాతన సాంకేతికతను వినియోగిస్తున్నామని, రాబోయే రోజుల్లో టెక్నాలజీ ద్వారా మరింత వేగంగా పాలన అందిస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# ఇక.. గ్రేటర్ విజయవాడ.. టీడీపీకి లాభమెంత.. ?




**హైదరాబాద్ పెన్ పవర్:** విజయవాడ మహానగరాన్ని మరింత విస్తరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఉన్న విజయవాడ ను గ్రేటర్ విజయవాడ గా మార్చాలన్నది రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన. ఈ క్రమంలో చుట్టుపక్కల ఉన్న 70- 80 గ్రామాల వరకు విజయవాడలో విలీనం చేయాలని నిర్ణయించింది. దీనికి సంబంధించి తాజాగా నోటిఫికేషన్ కూడా జారీ చేసింది. తద్వారా విజయవాడ నగర పరిధి భారీ స్థాయిలో పెరగనుంది. దీనిలోకి గన్నవరంలోని పలు ప్రాంతాలు అదేవిధంగా పనమలూరులో నియోజకవర్గంలోని పలు ప్రాంతాలు కూడా కలవనున్నాయి. తద్వారా గ్రేటర్ విజయవాడను విస్తరించి రాజధానికి అనుసంధానం చేయాలన్నది ప్రభుత్వం ఆలోచనగా ఉంది. ఇప్పటికే కృష్ణ నదిపై ప్రకాశం బ్యారేజీకి సమాంతరంగా మరో బ్యారేజీని నిర్మించనున్నారు. దీనికి కూడా టెండర్లు పిలిచారు. తద్వారా విజయవాడ నగరానికి అమరావతికి మధ్య అనుసంధానం ఏర్పడుతుంది. అయితే, గ్రేటర్ విజయవాడ ఏర్పడటం వల్ల రాజకీయంగా టిడిపికి ఎలాంటి ప్రయోజనం జరుగుతుందని ప్రధాన చర్చ. గతంలో జిల్లా విభజన ద్వారా కొత్త జిల్లాలను ఏర్పాటు చేయడం ద్వారా తమ మేలు జరుగుతుందని వైసీపీ అంచనా వేసుకుంది. కానీ గత ఎన్నికల్లో అది విఫలమైన విషయం తెలిసిందే. ఇప్పుడు విజయవాడ ను గ్రేటర్ విజయవాడ గా మార్చడం వల్ల టిడిపికి ఏమైనా ప్రయోజనం ఉంటుందా లేకపోతే అసలు ఏం జరుగుతుంది అనేది ఆ పార్టీకి సంబంధించిన కీలక నాయకుల మధ్య చర్చ నడుస్తోంది. ప్రస్తుతం విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న అంశాలను తీసుకుంటే ఇటు హైదరాబాద్ దిశగా గొల్లపూడి వైపు, గన్నవరం వైపు వచ్చేసరికి నున్న, అదే విధంగా విజయవాడ బెంజ్ సర్కిల్ దాటిన తర్వాత కానూరు వరకు మాత్రమే ఈ పరిధి విస్తరించి ఉంది.

దీనిని ఇప్పుడు అటు కంకిపాడు వరకు.. ఇటువైపు దాదాపు గన్నవరం దాకా అలాగే గుంటుపల్లి ఇబ్రహీంపట్నం వరకు కూడా విజయవాడ నగర పరిధిని విస్తరించాలని నిర్ణయించుకున్నారు. ఇవన్నీ టీడీపీకి అనుకూలంగా ఉన్న నియోజకవర్గాల్లో జరుగుతున్న మార్పులు కావడంతో తమకు మేలు జరుగుతుందని ఆయా పార్టీ వర్గాల మాట. గ్రామాలను విజయవాడలో కలపాలని కొన్ని గ్రామాల ప్రజలు కోరుతుంటే మరికొన్ని గ్రామాలు మాత్రం వద్దని జిల్లా పరిధిలోనే ఉంటామని చెబుతున్నాయి. ఇట్లా భిన్నమైనటువంటి అంశాలు తెరమీదకు వచ్చాయి. అయినప్పటికీ గ్రేటర్ విజయవాడ ను విస్తరించాలనే దిశగా ప్రభుత్వం అడుగులు ముందుకు వేసింది. దీనివల్ల నగర పరిధి పెరిగి రాజధానికి అనుసంధానం ఏర్పడుతుందని ప్రభుత్వం చెబుతోంది. తద్వారా రాజధాని పరిధిలోనే విజయవాడ నగరం కూడా కొనసాగుతుందని భావిస్తోంది. ఇది పార్టీ పరంగా తమకు మేలు చేస్తుందని నాయకులు భావిస్తున్నారు. ఈ ప్రక్రియను వచ్చే ఏడాది నాటికి పూర్తిచేయాలని తాజాగా విడుదల చేసిన ప్రకటనలో ప్రభుత్వం స్పష్టం చేసింది. గన్నవరం, నూజివీడు, పెనమలూరు, మైలవరం వంటి కీలక నియోజకవర్గాలకు సంబంధించిన 70 నుంచి 80 గ్రామాలు విజయవాడలో విలీనం కానున్నాయి. తద్వారా విజయవాడ నగరపాలక సంస్థకు ఆదాయం పెరగడంతో పాటు ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి జరుగుతుందని రహదారులు విద్యుత్ సౌకర్యం ఇంటింటికి నీరు పారిశుధ్యం మెరుగుపడుతుందని ప్రభుత్వం భావిస్తుంది. అంతేకాదు రాజధానికి అనుసంధాన నగరంగా కూడా విజయవాడ ఉంటుందని అంచనా వేస్తోంది.

# ముంబై ఇండియన్స్‌కి బిగ్ షాక్.. ఐపీఎల్ నుంచి రోహిత్ ఔట్..



**హైదరాబాద్ పెన్ పవర్:** ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఏప్రిల్ 12న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్ లో ఐదుసార్లు ఛాంపియన్ గా నిలిచిన ముంబై ఇండియన్స్‌కు చేదు జ్ఞాపకాన్ని మిగిల్చింది. డిఫెండింగ్ ఛాంపియన్ బెంగళూరు చేతిలో ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. దీంతో ఇప్పటి వరకు 4 మ్యాచ్ లు ఆడిన ముంబై కేవలం ఒక్క మ్యాచ్ లోనే విజయం సాధించి 3 మ్యాచ్ ల్లో ఓడింది. ఈ క్రమంలో ముంబైకి మరో బిగ్ షాక్ తగిలింది. రోహిత్ శర్మకు తొడ కండరాల గాయం (హామ్‌స్ట్రింగ్) జట్టును కష్టాల్లోకి నెట్టింది. ఇన్నింగ్స్ ప్రారంభంలో 13 బంతుల్లో 19 రన్స్ చేసిన హిట్ మ్యాన్, క్రీజులో ఉన్నంతసేపు ఇబ్బంది పడ్డాడు. గాయం తీవ్రత పెరగడంతో, ఫిజియోతో చర్చించిన తర్వాత మైదానాన్ని రోహిత్ శర్మ వీడాల్సి వచ్చింది.

మ్యాచ్ ముగిసిన తర్వాత వెస్టిండీస్ ప్లేయర్ షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్ మాట్లాడుతూ.. రోహిత్ శర్మ గాయం ఎంత తీవ్రంగా ఉందో ప్రస్తుతానికి ఖచ్చితంగా చెప్పలేమని తెలిపాడు. ఇది అభిమానుల్లో కొంత ఆందోళన కలిగిస్తున్నప్పటికీ, తాజాగా అందుతున్న నివేదికల ప్రకారం రోహిత్ శర్మకు వైద్య పరీక్షలు కొనసాగుతున్నాయి. సోమవారం నాడు ఆయనకు స్కానింగ్ పరీక్షలు జరుగుతాయని, ఆ ఫలితాల ఆధారంగానే తదుపరి మ్యాచ్‌లలో ఆడేదానిపై క్లారిటీ వస్తుందని వెల్లడించాడు.

ముంబై ఇండియన్స్ తమ తదుపరి మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌తో తలపడబోతుంది. జట్టు యాజమాన్యం రోహిత్ విషయంలో ఎలాంటి రిస్క్ తీసుకోవాలని అనుకోవడం లేదు.. ఒకవేళ గాయం స్వల్పమైంది అయినప్పటికీ, ముందు జాగ్రత్త చర్యగా పంజాబ్‌తో జరిగే మ్యాచ్‌లో అతడికి విశ్రాంతినిచ్చే అవకాశం ఉంది. ఐపీఎల్ సుదీర్ఘమైన టోర్నీ కావడంతో, కీలకమైన చివరి దశ మ్యాచ్‌ల కోసం రోహిత్‌ను సంపూర్ణ ఆరోగ్యంతో ఉంచాలని ముంబై ఇండియన్స్ యాజమాన్యం యోచిస్తోంది.

రోహిత్ శర్మ లాంటి అనుభవజ్ఞుడైన ప్లేయర్ దూరం కావడం ముంబై ఇండియన్స్ టీమ్ బ్యాటింగ్ లైనప్‌కు పెద్ద లోటు అని చెప్పొచ్చు. ఓపెనింగ్‌లో అతడు ఇచ్చే మెరుపు ఆరంభాలు జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తాయి. ఇప్పుడు రోహిత్ స్థానాన్ని ఎవరు భర్తీ చేస్తారు, ముంబై తిరిగి విజయాల బాట ఎలా పడుతుంది అనే అంశం ఆసక్తికరంగా మారింది. ఫ్యాన్స్ మాత్రం తమ అభిమాన ఆటగాడు త్వరగా కోలుకుని మైదానంలోకి రావాలని కోరుకుంటున్నారు.

# రికార్డు స్థాయిలో మహిళల టీ20 వరల్డ్ కప్ ప్రైజ్ మనీ.. విన్నర్స్‌కి రూ. 21 కోట్లు!







**హైదరాబాద్ పెన్ పవర్:** ఈ సంవత్సరం జూన్‌లో మహిళల టీ20 ప్రపంచ కప్ జరగనుంది. ఇందుకోసం (2026, ఏప్రిల్ 13న) అంతర్జాతీయ క్రికెట్ మండలి (ICC) భారీ ప్రైజ్‌మనీ ప్రకటించింది. వరల్డ్‌కప్‌లో విజేతలకు అందజేసే ప్రైజ్‌మనీని రికార్డు స్థాయిలో పెంచినట్లు వెల్లడించింది. 2 నెలల పాటు ఇంగ్లాండ్, వేల్స్‌లో జరిగే ప్రపంచ కప్ కోసం సుమారు 82 కోట్ల ప్రైజ్‌మనీ ఇవ్వనున్నట్లు తెలియజేసింది ఐసీసీ. గత సీజన్‌తో పోలిస్తే సుమారు 10 శాతం ప్రైజ్‌మనీ పెరిగింది. ఈసారి ఈ మెగా టోర్నమెంట్లో మొత్తం 12 జట్లు పాల్గొననున్నాయి. 2024లో కేవలం 10 టీమ్స్ మాత్రమే పాల్గొన్నాయి. జూన్ 12వ నుంచి జూలై 5వ తేదీ వరకు ఏడు వేదికల్లో టోర్నీ కొనసాగనుంది. లార్డ్స్ మైదానంలో ఫైనల్ మ్యాచ్ జరగనుంది. కాగా గత వరల్డ్‌కప్‌లో ప్రైజ్‌మనీ 74 కోట్లు ఉండగా, ఈసారి దాన్ని 82 కోట్లకు పెంచినట్లు ఐసీసీ ప్రకటించింది. వరల్డ్‌కప్ విజేతలు ఈసారి 21.8 కోట్ల ప్రైజ్‌మనీ అందుకోనున్నారు. ఇక రన్నరప్ జట్టుకి 10 కోట్ల రూపాయలని ఇవ్వనున్నట్లు వెల్లడించారు. అయితే సెమీ ఫైనల్లోకి ఎంటరైన టీమ్స్ కి 6.29 కోట్ల రూపాయలు ఇవ్వనుండగా, గ్రూపు మ్యాచ్ ఆడిన ప్రతి జట్టుకి రూ. 29 లక్షలు ఇచ్చేలా ప్రణాళికలు రూపొందిచింది ఐసీసీ. ప్రతి టీమ్ కు కనీసం రెండు కోట్లు దక్కే అవకాశాలు ఉన్నట్లు ఐసీసీ తన ప్రకటనలో వెల్లడించింది. జూన్ 12వ తేదీన బర్మింగ్‌హామ్‌లో శ్రీలంక వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య మొదటి మ్యాచ్ జరగనునంది. ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, భారత్, ఐర్లాండ్, నెదర్లాండ్స్, న్యూజిలాండ్, పాకిస్థాన్ , స్కాట్‌ల్యాండ్, దక్షిణాఫ్రికా, వెస్ట్ ఇండీస్ కూడా ఈ మెగా టోర్నీలో ఉన్నాయి. 24 రోజుల్లో మొత్తం 33 మ్యాచ్‌లు జరగనున్నాయి.

# వైభవ్ పక్కనే ఫోన్ వాడిన రాజస్థాన్ మేనేజర్.. బీసీసీఐ షోకాజ్ నోటీసులు




**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026లో భాగంగా RCB vs RR మ్యాచ్ సందర్భంగా ఒక సంచలన ఘటన చోటు చేసుకుంది. స్టేడియంలో ఆటగాళ్ల మెరుపులు ఒకెత్తయితే, డగౌట్‌లో జరిగిన ఒక ఘటన ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. రాజస్థాన్ రాయల్స్ టీమ్ మేనేజర్ రోమి భిందర్, మ్యాచ్ జరుగుతుండగా డగౌట్‌లో కూర్చుని మొబైల్ ఫోన్ వాడుతూ కెమెరాలకు చిక్కారు. ఐపీఎల్ నిబంధనల ప్రకారం, PMOA (Players and Match Officials Area) పరిధిలోకి వచ్చే డగౌట్‌లో ఫోన్లు లేదా ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు వాడటం పూర్తిగా నిషేధం.

రాజస్థాన్ జట్టు మేనేజర్ రోమి భిందర్ ఫోన్ చూస్తుండటం, పక్కనే యంగ్ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ కూడా ఆ స్క్రీన్ వైపు ఆసక్తిగా చూడటం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీనిని యాంటీ కరప్షన్ (ACU) నిబంధనల ఉల్లంఘనగా పరిగణించిన బీసీసీఐ, 48 గంటల్లో వివరణ ఇవ్వాలని అతడికి షోకాజ్ నోటీసు జారీ చేసింది. అయితే రోమి భిందర్ ఏదో ఆరోగ్య సమస్య కారణంగానే ఫోన్ దగ్గర ఉంచుకున్నారని, దీని కోసం ముందే అనుమతి కోరారని సమాచారం. కానీ, అనుమతి ఉన్నా లేకపోయినా డగౌట్‌లో ఫోన్ వాడటం నిబంధనలకు విరుద్ధం కావడంతో బీసీసీఐ విచారణను వేగవంతం చేసింది. బీసీసీఐ రూల్స్ బ్రేక్ చేసినట్లు తేలితే గనుక, భిందర్‌పై అధికారిక హెచ్చరిక, భారీ జరిమానా లేదా కొన్ని మ్యాచ్‌ల పాటు సస్పెన్షన్ విధించే ఛాన్స్ ఉంటుంది. ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ ఈ ఉదంతంపై సమగ్ర విచారణ జరిపిన తర్వాత నివేదిక సమర్పించాలని ఏసీయూను ఆదేశించినట్లు తెలుస్తుంది.



# నిజంగా రాముడే దిగొచ్చాడా అనుకున్నా!





బాలీవుడ్ లో అత్యంత భారీ బడ్జెట్‌తో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతోన్న చిత్రం -రామాయణ్-. నితేష్ తివారీ దర్శకత్వంలో రూపొందుతున్న పౌరాణిక గాథపై అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. ముఖ్యంగా సినిమాలో శ్రీరాముడిగా రణబీర్ కపూర్ నటిస్తుండటంతో? ఆయన పాత్ర ఎలా ఉండబోతుందా? అని ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో సెట్‌లో రణబీర్‌ను రాముడి గెటప్‌లో చూసిన నటి సురభి దాస్ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్న సురభి దాస్ షూటింగ్ సెట్‌లో రణబీర్ కపూర్‌ను చూసిన మొదటి క్షణాన్ని గుర్తు చేసుకున్నారు. రణబీర్ రాముడి గెటప్‌లో నడుచుకుంటూ వస్తుంటే? ఒక్క క్షణం తాను తన కళ్ళను తానే నమ్మలేకపోయానని వెల్లడించారు. -నిజంగా ఆ శ్రీరాముడే సాక్షాత్తు భూమి మీదకు దిగి వచ్చాడా? అన్నంత గొప్పగా రణబీర్ ఆహార్యం ఉందని మనసులో అనుకున్నాను. ఆయన కళ్ళలో ప్రశాంతత, గంభీరమైన రూపం చూసి తాను మంత్రముగ్ధురాలినయ్యానని పేర్కొన్నారు. రణబీర్ కపూర్ ఈ పాత్ర కోసం ఎంతగానో శ్రమిస్తున్నారు. కేవలం బాహ్యరూపం మాత్రమే కాకుండా? శ్రీరాముడి వ్యక్తిత్వాన్ని ఆకళింపు చేసుకోవడానికి మాంసాహారాన్ని మానేసి, మద్యానికి దూరంగా ఉంటూ కఠినమైన నియమాలు పాటిస్తున్నారు. ఈ క్రమశిక్షణే ఆయన ముఖంలో ప్రత్యేకమైన తేజస్సును తీసుకువచ్చిందని, అది సెట్‌లోని అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోందని సురభి వ్యాఖ్యానించారు. నటుడిగా రణబీర్ తనను తాను మలుచుకున్న తీరు అద్భుతమని ఆమె కొనియాడారు. దర్శకుడు నితేష్ తివారీ ఈ చిత్రంలోని ప్రతి పాత్రను, ప్రతి సన్నివేశాన్ని అత్యంత సహజంగా, భక్తిభావం ఉట్టిపడేలా తీర్చిదిద్దుతున్నారు. విజువల్ ఎఫెక్ట్స్ , సెట్స్ పరంగా ఎక్కడా రాజీ పడకుండా అంతర్జాతీయ ప్రమాణాలతో రామాయణ్ రూపొందుతోంది. ఇప్పటికే సోషల్ మీడియాలో లీక్ అయిన కొన్ని ఫోటోలు రణబీర్ లుక్‌పై పాజిటివ్ వైబ్స్‌ను క్రియేట్ చేయగా తాజాగా సురభి దాస్ చెప్పిన విషయాలు అభిమానుల్లో ఉత్కంఠను మరింత పెంచాయి. శ్రీరాముడిగా రణబీర్ కపూర్, సీతగా సాయి పల్లవి నటిస్తోన్న ఈ సినిమా భారతీయ సినీ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి.

ఒక నటుడు తన పాత్రలో ఎంతగా లీనమైతే? సెట్‌లోని తోటి నటీనటులు కూడా అంతటి ఆశ్చర్యానికి లోనవుతారో చెప్పడానికి సురభి దాస్ మాటలే నిదర్శనం. అలాగే సినిమాలో రణబీర్ కపూర్ – సాయి పల్లవిల మధ్య కెమిస్ట్రీ కూడా అద్భుతంగా పండనుందని సురభి దాస్ హింట్ ఇచ్చారు. వీరిద్దరూ ఆయా పాత్రల కోసం ప్రాణం పెట్టి నటిస్తున్నారని, సెట్‌లో వారి మధ్య జరిగే సంభాషణలు మరియు భావోద్వేగ సన్నివేశాలు ప్రేక్షకులను ఒక సరికొత్త లోకానికి తీసుకెళ్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publications D.No: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Prakasam, Andhra Pradesh - 523001 And Published At Shop No: 9, Bunny Xerox, Rtc Comlex, Kavali, Nellore Dist, Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2835" e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965